మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 31 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 25 - జనవరి- 2025

తిరుమల వెళ్లే వారికి అలర్ట్..

తిరుమల: ఈ ఏడాది రథసప్తమి ఫిబ్రవరి 4వ తేదీన వచ్చింది. రథ సప్తమికి భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. ఇందుకు సంబంధించి తిరుమలలో టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆలయంలో చేసిన ఏర్పాట్లను టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పరిశీలించారు.

అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికిన ధర

పశ్చిమ డివిజన్ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలం

24 ఖాళీ స్థలాలకు గాను 23 స్థలాలకు వేలంపాట

కూకట్‌పల్లి : కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) పశ్చిమ డివిజన్ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలంపాట ఈరోజు జరిగింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్లాట్లను వేలం వేసింది. చదరపు గజం అత్యధికంగా రూ.1.85 లక్షలు పలికింది.

రాజమండ్రి ఎయిర్‌పోర్టులో ప్రమాదం

రాజమండ్రి, జనవరి 24: రాజమండ్రి విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో ప్రమాదం చోటు చేసుకుంది. క్రెయిన్ వైర్ తెగి టర్మినల్ భాగం కిందపడింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులకే నూతన టెర్మినల్ భవన నిర్మాణం వద్ద ఈ ప్రమాదం జరిగింది. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

ఇక నా భవిష్యత్తు వ్యవసాయం

- విజయసాయి సంచలన ట్వీట్
- పాలిటిక్స్ నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటన
- తాను ఏ పార్టీలోకి వెళ్లబోవడంలేదని స్పష్టీకరణ

వైసీపీ సీనియర్ నేత, జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన విజయసాయిరెడ్డి తన ట్వీట్ తో హాట్ టాపిక్ గా మారారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ఆయన చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక...

వచ్చే బడ్జెట్‌లో ఏపీకి
అధిక నిధులు కేటాయించాలి : చంద్రబాబు

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌తో ఢిల్లీలో భేటీ అయ్యారు. నాలుగురోజుల దావోస్ పర్యటనను ముగించుకుని అర్ధరాత్రి ఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎం రాత్రి ఢిల్లీలోనే అధికారిక నివాసంలో బస చేశారు. శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై రానున్న బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కెటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో సమావేశమయ్యారు.

ఆడపిల్లల భద్రత, శ్రేయస్సు మా లక్ష్యం

ఏపీలో ఆడపిల్లల భద్రత, శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఆడపిల్లలందరికీ ట్విటర్‌లో శుభాకాంక్షలు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా ఆడపిల్లలు రేపటి మూలస్తంభాలుగా ప్రకాశించేలా చేస్తామని అన్నారు. ఆడబిడ్డలకు సమాన అవకాశాలు కల్పిస్తూ మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.

అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ

ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లు పిలిచామన్న నారాయణ

ప్రపంచ టాప్ 5 నగరాల్లో అమరావతి ఒకటిగా ఉండాలనేదే లక్ష్యమని వ్యాఖ్య

250 మీటర్ల ఎత్తుతో అసెంబ్లీని నిర్మిస్తామన్న మంత్రి

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరాతి నిర్మాణం పునఃప్రారంభమయింది. రాజధాని నిర్మాణం పనులను పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తాజాగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. న్యాయపరమైన ఇబ్బందుల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమయిందని తెలిపారు.

గ్రీన్ ఎనర్జీతో ఏపీలో భారీగా పెట్టుబడులు

- ప్రతీ ఇంట్లో ఒక వ్యక్తి ఉద్యోగస్తుడై ఉండాలని నాడు చంద్రబాబు నాయుడు సంకల్పించారని
- రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుందని
- అధికారంలో భాగస్వామ్యం ఉంది కనుక ప్రజల సమస్యలు తీర్చడంలో ముందున్నామని

విజయవాడ: రాబోయే ఐదేళ్ల కాలంలో ఏపీ మొత్తం క్లీన్ ఎనర్జీనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు మిగతా..2లో

రాజకీయాలకు గుడ్ బై..
విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం..

- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.
- ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది.
- సడెన్‌గా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి
- వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం

అమరావతి, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం చోటు చేసుకుంది.

పీఎంఏవై కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి..
కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ వినతి

- రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.
- ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి
- మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో

హైదరాబాద్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంఏవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పీఏఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్

ఒప్పందాలు పేపర్లకే పరిమితం
కాకూడదన్న కిషన్ రెడ్డి

- క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధిస్తోందని విమర్శ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తెలంగాణ కంపెనీలనే దావోస్ కు తీసుకెళ్లి అక్కడ ఎంవోయూలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానం తనకు ఏమీ అర్థం కాలేదని అన్నారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు

కేంద్రమంత్రి బండి సంజయ్
ఆసక్తికర వ్యాఖ్యలు

- అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని
- డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామని
- తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తాం.
- కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని..

కరీంనగర్, జనవరి 24: కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. శుక్రవారం నాడు కరీంనగర్‌లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా,

దావోస్ దారి ఖర్చులు వృధా చేసిన సీఎం రేవంత్

- దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు.
- రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని
- సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దావోస్, ఢిల్లీ యాత్రల్లో బిజీగా ఉన్నారని మిగతా..2లో

అక్రమ వలసదారులపై ఉక్కుపాదం..

ట్రంప్ ఆదేశాలతో 500 మందికిపైగా అరెస్ట్

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ వలసదారులను అరెస్ట్ చేయిస్తున్నారు. తాజాగా దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడిన సుమారు 500 మందికిపైగా వలసదారులను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. వందలమందిని దేశం నుంచి పంపించేశారు వలసదారుల అరెస్ట్‌పై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ స్పందించారు. అధ్యక్షుడు ట్రంప్

తిరుమల వెళ్లే వారికి అలర్ట్..

ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ... రథసప్తమి వేడుకలకు జిల్లా అధికార యంత్రాంగం, పోలీసులతో పాటు టీటీడీలో అన్ని విభాగాలతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. రథసప్తమి నాడు వాహన సేవలను తిలకించేందుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఏడు వాహనాలపై స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తారని అన్నారు. పుష్కరణిలో స్వామివారికి చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రథసప్తమి రోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశామని చెప్పారు. ఫిబ్రవరి 3,4,5వ తేదీల్లో సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేసినట్లు ప్రకటించారు. రథసప్తమి నాడు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. రథ సప్తమి వేడుకలు ఉదయం 5: 30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో మొదలై..రాత్రి 9గంటలకు చంద్రప్రభ వాహన సేవతో ముగుస్తాయని చెప్పారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణీ చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. రథసప్తమికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. గతంలో కంటే ఈ ఏడాది అదనపు బందోబస్తుతో భద్రతను ఏర్పాటు చేస్తామన్నారు. వాహన సేవలు చూడటానికి గ్యాలరీల్లోకి భక్తులకు అనుమతి ఉంటుందన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. వాహన సేవలను చూడటానికి వచ్చే భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు.

రాజమండ్రి ఎయిర్‌పోర్టులో ప్రమాదం

దీనికి సంబంధించి కొంత మంది కార్మికులు స్టీల్ స్ట్రెక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక స్టీల్ స్ట్రక్చర్ కిందకు కూలిపోయింది. దీనిపై ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ భవనానికి సంబంధించిన స్టీల్ స్ట్రక్చర్ కొంతభాగం నేలకొరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని.. ఇది పెద్ద ప్రమాదమేమీ కాదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ వెల్లడించారు.

తిరుమల వెళ్లే వారికి అలర్ట్..

కేంద్రమంత్రి ఆరా..

రాజమండ్రి విమానాశ్రయంలో టెర్మినల్ కూలిన ఘటనపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆరా తీశారు. కేంద్రం తరపున రామ్మోహన్ నాయుడు దావోస్ పర్యటనలో ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే అక్కడి నుంచే అధికారులతో మాట్లాడారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ, పౌర విమానయాన అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి.. ఈ ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కాగా.. రూ.200 కోట్ల వ్యయంతో గత డిసెంబర్ నుంచి ఎయిర్‌పోర్టులో నూతన టెర్మినల్ భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు నాటికి నూతన టెర్మినల్ భవనాలను పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈరోజు నూతన టెర్మినల్ భవనం నిర్మాణం వద్ద కార్మికులు పనిచేస్తున్న సమయంలో స్ట్రీల్ స్ట్రక్చర్‌కు సంబంధించి ఒక భాగం కిందపడిపోయింది. ఈ ఘటనలో గాయపడిన కార్మికుడిని రాజమండ్రిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు కూడా ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. స్ట్రక్చర్ కూలిపోడానికి కారణాలపై, గాయాలపాలైన వారి పరిస్థితి ఏంటి అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ

మంత్రి నారాయణ ఈరోజు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లను పిలిచామని నారాయణ తెలిపారు. అమరావతిని ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల నిర్మాణానికి నార్మన్ ఫోస్టర్ చేత డిజైన్ చేయించామని వెల్లడించారు. 2019కి ముందే టీడీపీ హయాంలో జడ్జ్ లు, అధికారులు, ఉద్యోగుల కోసం మొత్తం 4,053 ఫ్లాట్ లతో అపార్ట్ మెంట్ల పనులు ప్రారంభించామని తెలిపారు. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తామని... సమావేశాలు లేని రోజుల్లో దాన్ని టూరిజం స్పాట్ గా మార్చేలా డిజైన్లు రూపొందించామని చెప్పారు. తాగునీటి పైపులు, విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు అండర్ గ్రౌండ్ లో ఉండేలా చేస్తున్నామని

అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికిన ధర

అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికింది. ఇక్కడి 24 ఖాళీ స్థలాలకు గాను 23 స్థలాలకు వేలంపాట ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, కేపీహెచ్‌బీ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలంపాట వ్యవహారంపై హైకోర్టులో శుక్రవారం నాడు విచారణ జరిగింది. కేపీహెచ్‌బీ ఫేజ్ 15 కాలనీ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ జరిపారు. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. 54.29 ఎకరాల స్థలంలో లేఔట్ ఉందని, అందులో 10 శాతం గ్రీనరీ కోసం వదిలేయాలని, కానీ గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారా? అని కోర్టు ప్రశ్నించింది. అయితే 10 శాతం స్థలాన్ని ఇప్పటికే జీహెచ్ఎంసీకి అప్పగించినట్లు ఏజీ కోర్టుకు తెలిపారు. లేఔట్‌లో గ్రీనరీ కోసం కేటాయించిన 10 శాతం భూమి వివరాలను ఇవ్వాలని ఏజీని కోర్టు ఆదేశించింది. తుది కేటాయింపులు చేయకూడదనే షరతుతో వేలంపాటను కొనసాగించవచ్చని తెలిపింది. తదుపరి విచారణను వచ్చే గురువారానికి వాయిదా వేసింది.

కేంద్రమంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

సంచలన విషయాలు బయటపెట్టిన ఎల్ అండ్ టీ..

తెలంగాణకే ఎక్కువ ఇండ్లు: కేంద్రమంత్రి

"ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నాం. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తాం. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుంది. విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా" అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. కాగా.. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఈరోజు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు.

ఒప్పందాలు పేపర్లకే పరిమితం కాకూడదన్న కిషన్ రెడ్డి

దావోస్ లో చేసుకున్న ఒప్పందాలు కేవలం పేపర్లకే పరిమితం కాకూడదని... క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొందరు వ్యాపారవేత్తలపై పక్షపాతం చూపిందని... ఈ ప్రభుత్వం అందరినీ వేధిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధించని పారిశ్రామికవేత్త ఒక్కరు కూడా లేరని అన్నారు. మరోవైపు, దావోస్ పర్యటనను ముగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ కు చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల్లో మేఘా కంపెనీ ఒప్పందం కూడా ఉండటం విమర్శలకు దారితీసింది.

ఇక నా భవిష్యత్తు వ్యవసాయం

విజయసాయిరెడ్డి పార్టీ కోసం గళం విప్పిన సందర్భాలు అతి తక్కువ అని చెప్పాలి. విజయసాయి జగన్ కు దూరం జరుగుతున్నారని కొన్ని నెలలుగా ప్రచారం జరుగుతోంది. అది ఇవాళ నిజం అయింది. కాగా, రాజకీయాల నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన విజయసాయి... తాను ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. ఇక తాను వ్యవసాయం చేసుకుంటూ బతుకుతానని వెల్లడించారు. "ఇక నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకు, పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను" అని విజయసాయిరెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

పీఎంఏవై కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి.. కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ వినతి

(11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు...

అక్రమ వలసదారులపై ఉక్కుపాదం..
ట్రంప్ ఆదేశాలతో 500 మందికిపైగా అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్టైన వారంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిన నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారేనని తెలిపారు. అంతేకాకుండా సైనిక విమానాల్ని ఉపయోగించి వందలాదిమందిని బహిష్కరించినట్లు తెలిపారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధ్యక్షుడు ట్రంప్ నెరవేరుస్తున్నట్లు కరోలిన్ వివరించారు. కాగా, అక్రమ వలసలదారుల బహిష్కరణకు సంబంధించి తీసుకొచ్చిన కీలక బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఇటీవలే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దొంగతనాలు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ ఆమోదించిన అత్యంత ముఖ్యమైన ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బిల్లు ఇదే అని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు. దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని, వారందర్నీ అణిచివేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు. దాంట్లో 48 శాతం మంది.. ఒకరి కన్నా ఎక్కువ మందిని హతమార్చినట్లు ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో జైళ్లలో ఉన్న వారు అమెరికాకు వచ్చేస్తున్నట్లు తెలిపారు. వెనిజులాలో క్రైం రేటు 78 శాతం తగ్గినట్లు ట్రంప్ చెప్పారు. విదేశాల్లోని వీధి గ్యాంగ్‌లు ఇప్పుడు అమెరికాకు వచ్చేశాయని, ఆ ముఠాల ఆగడాలను కొలరాడో, లాస్ ఏంజిల్స్‌లో చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. పీవ్ రీసెర్చ్ సెంటర్ ప్రకారం.. అమెరికాలో 40 లక్షల మంది మెక్సికన్లు అక్రమంగా జీవిస్తున్నారు. 2022లో సరిహద్దు ద్వారా సుమారు లక్షన్నర మంది మెక్సికన్లు అమెరికాలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అమెరికాకు వలస వెళ్తున్న వారిలో భారత్, చైనా, వెనిజులా, క్యూబా, బ్రేజిల్, కెనడా దేశస్థులు ఉన్నారు.

రాజకీయాలకు గుడ్ బై..
విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం..

మొదటి పేజీ తరువాయి

వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విజయసాయి రెడ్డి.. ఇదే తన చివరి ట్వీట్ అని పేర్కొన్నారు. విజయసాయి రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం.. ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. వైసీపీలో టాప్ లీడర్‌గా ఉన్న విజయసాయి.. సడెన్‌గా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇంతకీ విజయసాయి రెడ్డి ఏం ట్వీట్ చేశారో ఓసారి చూద్దాం..

విజయసాయి రెడ్డి పోస్ట్ ఇదే..

'రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. రాజ్యసభ సభ్యత్వానికి జనవరి 25వ తేదీన రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీలోనూ చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కు, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మకు సదా కృతజ్ఞుడిని. వైఎస్ జగన్‌కు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాను. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశాను. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశాను. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించాను. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాను.' అని విజయసాయి రెడ్డి పోస్ట్ చేశారు.

గ్రీన్ ఎనర్జీతో ఏపీలో భారీగా పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాంక్లేవ్ -2025లో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతీ ఇంట్లో ఒక వ్యక్తి ఉద్యోగస్తుడై ఉండాలని నాడు చంద్రబాబు నాయుడు సంకల్పించారని అన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి చేసిన ఐటీ రంగంతో తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రీన్ ఎనర్జీతో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుందని తెలిపారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు తగ్గుతున్నాయి: మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు తగ్గుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ పాల్గొని మాట్లాడారు. అన్ని స్థాయిల్లో వ్యవస్థలో పద్ధతి ప్రకారం అన్ని పదవుల నిర్ణయం జరుగుతుందని చెప్పారు. అధికారంలో భాగస్వామ్యం ఉంది కనుక ప్రజల సమస్యలు తీర్చడంలో ముందున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. సూర్యఘర్ ద్వారా ప్రతీ ఇంటికి ఆదాయ వనరుగా మార్చే పనులు చేస్తున్నామని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోడ్‌లో మెడికల్ కాలేజీలు తేవాల్సిన పరిస్థితికి గత వైసీపీ ప్రభుత్వమే కారణమన్నారు. నిధులు సరిగా ఇవ్వకుండా కాలేజీల నిర్మాణం జరగకపోవడానికి గత ప్రభుత్వం కారణమని ఆరోపించారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీలో విద్యార్థినులకు హాస్టల్ లేదన్నారు. 4 మోడల్‌లో మెడికల్ కాలేజీలు వచ్చిన దానికి తగిన ఫ్రీ సీట్లు ఉంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

దావోస్ దారి ఖర్చులు వృధా చేసిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, జనవరి 24: మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కేంద్రానికి ఏపీ సీఎం చంద్రబాబు ఉత్తరాలు రాస్తున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు.. గోదావరి జలాలు తరలించుకుపోతుంటే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దావోస్, ఢిల్లీ యాత్రల్లో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్, తుంగభద్ర నీళ్ళను కర్ణాటక తరలించుకుపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

మరికొన్ని గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు.. రైతు భరోసా పథకానికి కావాల్సింది ఇవే..

అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా నీటిని తరలించుకు పోతుంటే సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు స్పందించరంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. నీటిపారదల శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫెయిల్ అయ్యారని విమర్శించారు. ఉత్తమ్‌కు చేతనైతే.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు.

రైలు ప్రమాద బాధితులు.. నష్ట పరిహారం ఎలా క్లెయిమ్ చేసుకోవాలంటే..?

200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తీసుకు వెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. హక్కుగా రావాల్సిన నీటిని సైతం 13 నెలలుగా తెలంగాణ ప్రభుత్వం సాధించ లేకపోయిందంటూ ఎద్దేవా చేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి రూ. 40 వేల కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పిస్తామని నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా హరీష్ రావు గుర్తు చేశారు. తుంగభద్ర నుంచి నీళ్ళు రాకుండా కర్ణాటక అడ్డుకుంటోన్న సీఎం రేవంత్ రెడ్డి మాత్రం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రయోజనాలు గండి కొట్టిన ఆదిత్యానాథ్ దాస్‌ను రాష్ట్ర ఇరిగేషన్ శాఖ సలహాదారుగా పెట్టుకోవడం దారుణమైన విషయమని హరీష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణకు అన్యాయం చేసినందుకు గతంలో ఇదే ఆదిత్యానాథ్ దాస్‌కు మూడు నెలల జైలు శిక్ష పడిందని మాజీ మంత్రి హరీష్ రావు గుర్తు చేశారు.

పులివెందులలో ఘనంగా
నారా లోకేష్ జన్మదిన వేడుకలు .

పులివెందుల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన

వేడుకలు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ పులివెందుల పట్టణంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంల భాగంగా గురువారం పులివెందుల పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి ఉమాదేవి కేకు కట్ చేసి నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో యువ నాయకుడిగా అడుగుపెట్టి, రథసారథిగా పార్టీని విజయతీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించి, మంత్రిగా తన బాధ్యతలను అత్యుత్తమంగా నిర్వర్తిస్తూ, తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేస్తూ, ప్రజల హృదయాలను గెలుచుకుంటోన్న మన నాయకుడు, మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొత్త గమ్యాలను చేరుకుంటుందని వారన్నారు. త్వరలోనే కాంబల్లె గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించడానికి మంత్రివర్యులు నారా లోకేష్ వస్తారని వారు పేర్కొన్నారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ప్రతిసారీ కొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్న మీ నడవడిక, మీ తీరు ప్రతి ఒక్కరికీ ఆదర్శం. నారా లోకేష్ అడుగుజాడల్లోనే నడుస్తామని వారు అన్నారు. భవిష్యత్తులో నారా లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్

పులివెందుల : పిల్లలపై ప్రేమతో ఎంతో మంది తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి పిల్లలను వారే ప్రమాదంలోకి నెడుతున్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం 36వ జాతీయ రహదారి ఉత్సవాల సందర్భంగా పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు విద్యార్థులకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలు నడుపుట చట్ట విరుద్ధమని తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురి అయితే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మైనర్ పిల్లలు వాహనాలు వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి సంబంధించిన పత్రాలను వాహనదారు దగ్గర ఉండాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ట్రాఫిక్ సిఐ హాజీవలి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

"జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమం

వివిధ కాలేజీల్లో రాజ్యాంగం గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ

పులివెందుల : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి ,పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల లలోని వివిధ కాలేజీల్లో రాజ్యాంగం గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా వారు మాట్లాడుతు భారత రాజ్యాంగం భారత ప్రజలమైన మనము మన భారతదేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పవిత్రదీక్షతో తీర్మానించి మన దేశ పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాల్ని ఆలోచనా భావప్రకటనా మతవిశ్వాస ఆరాధనా స్వేచ్ఛను హోదాల్లోనూ అవకాశాలలోను సమానత్వాన్ని సాధించేందుకు వ్యక్తి గౌరవాన్ని జాతీ ఐక్యత సమగ్రతను కల్పించే సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని మన రాజ్యాంగ నిర్ణాయక సభ లో 1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి శాసనీకరించి ఆమోదించి మనకు మనము సమర్పించుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు,తుపల్లి రాజారెడ్డి, లక్ష్మి రెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి, చందు కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఐటి విద్యాశాఖ మంత్రి వర్యులు
నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పులివెందుల : పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాలమేరకు పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి, పుప్పాల వర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో నవ యువనాయకుడు,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి , నారా లోకేష్ అన్న జన్మదినాన్ని పురస్కరించుకొని పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎప్పటికప్పుడు ప్రజలను ప్రజల సమస్యల కోసం పాటుపడుతూ తన ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్న ముందుకు సాగుతున్న మా యువ నాయకుడు కి ఆయురారోగ్యాలు నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, పులివెందుల టీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి గంగాధర్ రెడ్డి ,నల్లగారి భాస్కర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు

పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 23:** స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో మొదట ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ,తదంతరం నాయకులు నేతాజీ ఘనత ను గురించి, స్వాతంత్ర ఉద్యమం లో ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు, ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ లు హాల్ గంగాధర్ రెడ్డి, హఫీజ్, నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు ఏర్వ వెంకట సుబ్బయ్య,కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్,కో ఆప్షన్ చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, నాయకులు హరి,రాయుడు, మొహమ్మద్,మెకానిక్ శేఖర్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

రహదారులపై గుంతలు పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలి

కూటమి ప్రభుత్వం పై పూల భాస్కర్ ఘాటైన విమర్శలు.

కడప : కడప చెన్నై రహదారిపై ఏర్పడిన గుంతలను పూర్తి ప్రజల, ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలంటూ ఈరోజు రాజంపేట మండలం అన్నమయ్య 108 అడుగుల విగ్రహం సమీపంలోని జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల వద్ద పిసిసి మాజీ అధికార ప్రతినిధి, రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పూల విజయభాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా రహదారిపై ఏర్పడిన గుంతల్లో చెట్లు నాటి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిరసన తెలిపారు. అనంతరం రహదారిపై కాసేపు నిలబడి అటు ఇటు వెళ్లే ప్రయాణికులకు ఈ మార్గంలో భారీ గొంతులు ఉన్నాయని స్పీడుగా వెళ్లి ఆసుపత్రి పాలు కావద్దని నిదానంగా వెళ్ళండి అంటూ అప్రమత్తం గత నాలుగు నెలలుగా ఈ మార్గంలో ఏర్పడిన గుంతల్లో వందలాది వాహనాలు ప్రమాదాలకు గురై పదుల సంఖ్యలో వాహన చోదకులు మరణించారని, వందల సంఖ్యలో వాహనాలు దెబ్బతిన్నాయని అదేవిధంగా సుమారు 1000 మంది వరకు రోడ్డు ప్రమాదాల గురై ఆస్పత్రి పాలై అవిటి వాళ్ళు అయ్యారని ఆరోపించారు. ఈ మార్గంలో నిత్యం స్థానిక ఎమ్మెల్యే తోపాటు కలెక్టర్లు ఎమ్మెల్యేలు మంత్రులు పర్యటిస్తున్నప్పటికీ రహదారి కి మరమ్మత్తులు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం లో ఉండే మూడు పార్టీలకు చెందిన నాయకులు ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కడప చెన్నై జాతీయ రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రహదారి పై ఏర్పడిన గుంతలు పూడ్చాలని ప్రతిపక్షంలో ఉన్నటువంటి ప్రస్తుత రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కూడా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోవడం ప్రశ్నించకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఘాటుగా విమర్శించారు. ఒంటిమిట్ట నుంచి తీసుకుంటే రేణిగుంట వరకు గత నాలుగు నెలల నుంచి ఈ మార్గంలో ఎన్ని ప్రమాదాలు జరిగాయో తెలియాలంటే ఒంటిమిట్ట నందలూరు రాజంపేట పుల్లంపేట ఓబులవారిపల్లె రైల్వే కోదూరు మండలాలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్సీ కేసులు వివరాలు తీసుకుంటే స్పష్టంగా అర్థమవుతుందని అప్పుడు ప్రమాదాలకు గురై అక్కడికక్కడే చనిపోయిన వారి సంఖ్య ప్రభుత్వ ,ప్రైవేట్ హాస్పిటల్ లో, చికిత్స పొంది అవిటి వారి అయిన వివరాలు కూడా తెలుస్తాయని ప్రభుత్వానికి సూచించారు. ఈ రహదారిలో ఇంతమంది ప్రాణాలు కోల్పోతున్న ఆసుపత్రి పాలవుతున్న జాతీయ రహదారి నిర్వహణ అధికారులు, స్థానిక నాయకులు తోపాటు ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఇందులో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సంక్రాంతి మునుపు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు మాట్లాడుతూ సంక్రాంతికి ఎక్కడ కూడా నియోజకవర్గ పరిధిలో గుంతలు ఉండకూడదు .ఆ బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదే అని చెప్పారు కానీ రాజంపేటలో వైసీపీ ఎమ్మెల్యే ఉండడం వలన ఆయన బాధ్యత తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజంపేటలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సమన్వయకర్తలు ఉన్నప్పటికీ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చేటువంటి కార్యక్రమం లో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి పార్టీల నాయకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు షేక్ మహమ్మద్ఆదిల్, షేక్ అబ్దుల్లా, నాసిర్, నాగూర్, కడియాల సుధాకర్, రసూల్, మహమ్మద్ అలీ, యాస్మిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా దివంగత నాయకులు చిన్న పిల్లల
డాక్టర్ ఈ సి గంగిరెడ్డి జయంతి వేడుకలు

పులివెందుల : స్థానిక శ్రీనివాస థియేటర్ సమీపంలో లో మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా ఈ సి గంగిరెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమం లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం స్థానిక అంధుల ఆశ్రమం నందు అంధులకు స్వీట్ లు పంపిణీ చేశారు, కార్యక్రమం నాయకులు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు , కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ లు హాల్ గంగాధర్ రెడ్డి, హఫీజ్, నూర్ భాషా రాష్ట్ర అధ్యక్షులు రసూల్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు ఏర్వ వెంకట సుబ్బయ్య,కౌన్సిలర్ లు గండి రాము, ఖాదర్,కో ఆప్షన్ చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్, నాయకులు హరి,రాయుడు, మొహమ్మద్,మెకానిక్ శేఖర్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ ను కలుసు కున్న సిరిపురపు

రణస్థలం : భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన పాతపట్నం నియోజకవర్గం నకు చెందిన సిరిపురపు తేజేశ్వరరావు క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ఈఆర్ ను మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా పనిచేద్దామని పేర్కొన్నారు.ఆయనతో పాటు కటమి నేతలు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో
ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

వేంపల్లె : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో టిడిపి నేతల సమక్షంలో కేక్ ను కట్ చేసి సంబరాలు చేపట్టారు. అలాగే టిడిపి కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందిన నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలో కూడ టిడిపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. తండ్రికి, తాతకు తగ్గ వారసుడిగా నారా లోకేష్ ఎదుగుతున్నట్లు చెప్పారు. యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. యువగళంతో టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారని చెప్పారు. అలాగే ఎక్కడైనా టీడీపీ శ్రేణులకు ఇబ్బందులు ఎదురైన వెంటనే క్షణాల్లో అక్కడకు వెళ్లి పార్టీ శ్రేణులకు అండగా నిలిచారని చెప్పారు. టిడిపి పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారని చెప్పారు. జైలులోని తండ్రి పరామర్శిస్తూనే పార్టీని ఎన్నికలకు రెడీ చేశారని తెలిపారు. లోకేష్ ధైర్యంగా నిలబడిన తీరు నిజంగానే ఆయనలోని అసలు సిసలు నాయకుడిగా జనాలకు పరిచయం చేసిందన్నారు. అభిమన్యుడిలా కాకుండా అర్జునుడిలా ఎన్నికల యుద్ధంలో గెలిచి ప్రత్యర్థులను చిత్తు చేయడంలో లోకేష్ పాత్ర పోషించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వీరభద్ర షేక్ మొహమ్మద్ తెలంగాణ వల్లి దక్క రమేష్ గోగుల మారుతి నాగూరు గణపతి రెడ్డి పి పి చంద్రాయుడు ఎద్దుల రాము గణేష్ నాయక్ గొడ్డెళ్ళ శివ షేక్ ఇలియాస్ వెంకట శివ డీలర్ ఈశ్వరయ్య యల్లాక్క గారికొండయ్య శేషగిరి కుమ్మరంపల్లి రెడ్డయ్య బాలు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

భారత జాతీయ సైన్యం అధినేతకు ఘన నివాళి:

వేంపల్లి :జనవరి 23 ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత జాతీయ సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి భారతీయులకు ఎంతో ఆదర్శనీయుడు అభినంద నీయుడని స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు పేర్కొన్నారు.కళాశాల చరిత్ర శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.చరిత్ర శాఖాధ్యాపకులు బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులలో నేతాజీ అతిముక్యుడని స్వాతంత్రం సాధించడంలో ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు.రెండవ స్వాతంత్రోద్యమంలో మన ప్రధాన ప్రత్యర్థి బ్రిటిష్ కష్ట కాలంలో ఉన్నప్పుడు వాటిని అనుకూలంగా మార్చుకొని తన జాతీయ సైన్యం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన వీరుడని కొనియాడారు.తెలుగు శాఖ అధిపతి డాక్టర్ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ జాతీయ ఉద్యమ వీరులను మనము నేటితరం ఆదర్శంగా తీసుకొని జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేట్ రిబ్బన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ ,కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్ ,లైబ్రరీ విభాగాధిపతి మాధవరావు ,రాజారెడ్డి ,ప్రసాద్ , వినోద్ , పీడి తేజేంద్ర , అధ్యాపక ఆధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

ఎమ్మెల్సీ కార్యాలయంలో
ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు

వేంపల్లె : రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లెలోని గండి రోడ్డులోని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్, మాజీ ఎంపిటిసి జివి రమణ ఆధ్వర్యంలో టిడిపి నేతల సమక్షంలో పెద్ద కేక్ ను కట్ చేసి సంబరాలు చేపట్టారు. అలాగే టిడిపి కార్యకర్తలకు, అభిమానులకు ఎమ్మెల్సీ కార్యాలయంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు ఆర్ వి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందిన నాయకుడు మంత్రి నారా లోకేష్ అన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలో కూడ టిడిపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎస్పీ జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, మల్లంగి గోపాల్ రెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి, ప్రకాష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, ఇడుపులపాయ పోతిరెడ్డి శివ, కావలి భాను కిరణ్, చలం, కామిశెట్టి సతీష్, జయ, మహేష్ జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జ్ దాసరి రవి తో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

శరవేగంగా జరుగుతున్న గద్దల బండ
తండా నుంచి ఎర్రగుంట పల్లి.బిటీ రోడ్డు పనులు...

తనకల్లు : శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ టీడీపీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు పర్యవేక్షణ లో బిటి రోడ్డు పనులు శర వేగంగా జరుగుతున్నది.ఇప్పటికే కల్వర్టు పనులు పూర్తి అవ్వడం.. త్వరిత గతిలోనే ప్రజలకి అందుబాటులో తీసుకొని రావడం కోసం రాత్రి పగలు పనులు జరుగుతున్నవి. ఒక నెల లోపల రోడ్డు ప్రజలకి అందుబాటులోకి వస్తుంది అని మాజీ మండల కన్వీనర్ శంకరన్న తెలపడం జరిగినది.అంత త్వరిత గతిన పనులు జరగడం తో ప్రజలు సంతోసాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కొడికొండలో సచివాలయంలో ఆధార్ కార్డు అప్డేట్ కేంద్రం

చిలమత్తూర్ : చిలమత్తూర్ మండల కొడికొండ పంచాయతీ సచివాలయంలో సచివాలయం సిబ్బంది ఆధార్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ చిన్నపిల్లల ,పెద్దవాళ్ళు ఎవరైనా ఆధార్ లో ఏమైనా పొరపాట్లు ఉంటే వెంటనే సచివాలయం కేంద్రానికి వెళ్లి ఆధార్ కార్డు అప్డేడ్ చేసుకోవలసిందిగా మనవి.ఈ ఆధార్ క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము

సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ఉత్సవాలు

వరంగల్ : నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. నేత సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, టిడివివి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ దేశ చరిత్రలో స్వాతంత్ర్య సమరంలో ముందుండి పోరాటాలు నిర్వహించిన ఉద్యమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ తెలంగాణ సమాజం మొత్తం ఇటువంటి మహనీయులను స్మరిస్తూ వారు చేసినటువంటి త్యాగాలను గుర్తు చేస్తూ నేటి తరానికి ఆదర్శవంతులుగా తీసుకోవాలని వారు అన్నారు. మహనీయులు త్యాగాలను నిత్యం స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్చి పియఎస్ మండల కమిటీ అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, నల్లబెల్లి గ్రామ కార్యదర్శి సాధన పెల్లి ధర్మేందర్, కొండి అశోక్, పులి చక్రపాణి, లింగయ్య, ఎండి షబ్బీర్ పాషా, పెరుమాండ్ల విష్ణు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జోమ్ ఎక్కిన పంట పొలాలను పరిశీలన

పులివెందుల : పులివెందుల నియోజకవర్గంలోని నక్కలపల్లె సమ్మర్ స్టోరేజ్ క్రింద జోమ్ ఎక్కిన పంట పొలాలను జలవనరుల శాఖ అధికారులు సి ఈ శ్రీనివాసులు, ఎస్ ఈ కొండారెడ్డి,డి ఈ చంద్ర సురేష్ ఈ ఈ రాజశేఖర్ ఏ ఈ మస్థాన్ వలి తదితర అధికారులతో కలిసి పంట పొలాలను పరిశీలించిన తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి . జోమ్ ఎక్కిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం అధికారులు మాట్లాడుతూ జోమ్ ఎక్కకుండా చర్యలు తీసుకుంటామని తొందరలోనే ఈ సమస్యను పరిష్కారం చేస్తామని రైతులకు అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నక్కలపల్లె గ్రామ రైతులు, ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

పులివెందుల : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం వ్యవస్థాపకులు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు గురువారం పులివెందులలోని నగరిగుట్ట రాజారెడ్డి కాలనీ ప్రాంతంలో రాష్ట్ర టిడిపి మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, నల్ల గారి భాస్కర్ రెడ్డి , షేక్ ఖాసిం వల్లి మరియు షేక్ సమ్మద్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజన్ ఉన్న యువ నేత సారధ్యంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని, యువగళ్ళంలో 3.250 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను గుర్తించి, ప్రజలను చైతన్యవంతులు చేశారని పేర్కొన్నారు. నాడు యువగళంలో ప్రజలకు ఇచ్చిన హామీలను టిడిపి అధికారంలోకి వచ్చి మంత్రిగా హామీలను నెరవేరుస్తున్న గొప్ప యువ నాయకుడు అని అభివందించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, షేక్ ఖాసిం వలి,కంబల్లె గంగాధర్ రెడ్డి, షేక్ సమద్, ముళ్ళ అజ్మతుల్లా,మా భాష, మచ్చ శ్రీనివాసులు,అంబకపల్లి మునయ్య, ఉమర్, అభిలాష్, షేక్ షామీర్,సాయి,రఘు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

27 నుంచి కందుల కొనుగోలు

-వ్యవసాయ అధికారి విజయకుమార్

కూడేరు : కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురం, పి. నారాయణపురం గ్రామాల్లో ఈ నెల 27 నుంచి కందుల కొనుగోలును ప్రారంభించనున్నట్లు మండలం వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు .గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీ లక్ష్మీనరసింహ రైతు పరస్పర సహకార సంఘం తరపున కందుల కొనుగోలు జరుగుతుందన్నారు. క్వింటా కందులు రూ. 7550లతో కొనుగోలు చేస్తారని తెలిపారు. కొనుగోలు ప్రభుత్వ నిబంధనల మేరకు జరుగుతుందన్నారు .ఒక ఎకరాకు రెండున్నర క్వింటాల చొప్పున ఈ -పంట నమోదు ఎన్ని ఎకరాలకు చేయించుకుని ఉంటే అన్ని ఎకరాలలో పంట దిగుబడిని కొనుగోలు చేస్తారన్నారు. కందులు అమ్మదలిచిన రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించి కంది రైతులకు అవగాహన కల్పించారు.

పేదల అభివృద్ధే ప్రజా పాలన లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల : హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోనీ సి.ఎస్.ఐ పాఠశాలలో జరిగిన మూడవరోజు ప్రజా పాలన ప్రభుత్వ పథకాల వార్డులు 1, 2,12,13,14, ఐదు వార్డుల సభలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా సభను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతు పేద ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యమని, ఇట్టి పథకాల లిస్టులో ఎవరి పేరైనా రానిచో ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియని అందరి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, బండి రాణి, శనిగారపు రజిని, మార్క ఉమా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఫాతిమా, పరకాల మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మ కంటి రుద్రమదేవి, అగ్రికల్చర్ ఏ.ఈ.ఓ శైలజ, మున్సిపల్ ఆర్.ఓ రఘు, మున్సిపల్ ఆర్ ఐ రవి, మెప్మా టి.యం.సి టి సతీష్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆశ వర్కర్లు సిబ్బంది, ఆర్.పి లు, వార్డ్ ఆఫీసర్స్, ఐదు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో స్కూటర్ డీ 5 మందికి గాయాలు

చక్రాయపేట : గండి క్షేత్రం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటో స్కూటర్ ఢీకొని 5

మంది గాయాల పాలయ్యారు. అటుగా వెళుతున్న వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 108 కు ఫోన్ చేశారు. గాయపడిన క్షతగాత్రులను చక్రాయపేట ఎస్సై వారిని హుటాహుటిన వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి108 వాహనములో తరలించారు వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడిన వారి ప్రధమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించారు

జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందవద్దు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలి

- ఎం.పి.డి.ఓ పెద్ది ఆంజనేయులు.

పరకాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల పై పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ సభకు ముఖ్య అధిదిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 16 నుండి అధికారులు ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ప్రకారం గ్రామాలలో విచారణ జరిపి అర్హుల జాబితా తయారు చేసి గ్రామ సభలో చదివి వినిపించిన మీదట పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.

రైతు భరోసా కొరకు నాగారం లో 10 వెల్లంపల్లిలో 8, ఇందిరమ్మ ఇండ్ల కై నాగారంలో 75, వెల్లంపల్లిలో 100.

ఆత్మీయ భరోసా కొరకు నాగారంలో 40, వెల్లంపల్లి లో 30, ఆహార భద్రత కార్డుల కొరకు నాగారం లో 180, వెల్లంపల్లి లో 132 దరఖాస్తులు సమర్పించినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలతో మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసినట్లు గ్రామ సభ తీర్మానం ప్రకారం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు. తహసిల్దార్ ఏ.వీ.బాస్కర్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్.ఐ లు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ప్రజల పాల్గొన్నారు.

చోళసముద్రంలో పర్యటించిన ఆర్డిఓ

-విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



కూడేరు(కదిలించే వార్త) జనవరి 23: కూడేరు మండల పరిధిలోని చోళసముద్రంలో గురువారం ఆర్డిఓ కేశవ నాయుడు పర్యటించారు. గత ప్రభుత్వంలో 132-33 విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయింది. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు గాను రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 1062,1063 భూమిని చూపించారు. ఆ భూమి అనువుగా ఉంటుందా ?లేదా? అని ఆర్డిఓ పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ బాషా డిప్యూటీ తహసిల్దార్ సూర్య ప్రతాప్ సర్వేయర్ ఆయేషా సిద్ధికి విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఎడిపై విద్యాసంస్థలపై చర్యలకు జాప్యమేందుకు

ఏ.ఐ.ఎస్.బి, ఆర్.ఎస్.యూ.

కడప : విద్యాశాఖ అధికారులను, విద్యార్థులను మోసం చేస్తూ అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ఎడిపై విద్యాసంస్థలపై చర్యలకు జాప్యమెందుకని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్, రేవల్యూషనరి స్టూడెంట్ యూనియన్ ఆర్.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ డిమాండ్ చేశారు, గుర్తింపు లేకుండా అక్రమ అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ఎడిపై స్కూల్ పై చర్యలు తీసుకోవాలాని డిఈఓ కార్యాలయం ముందు ఏ.ఐ.ఎస్.బి,ఆర్.ఎస్.యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ కడప నగరం, ప్రొద్దుటూరు పట్టణం నందు ఎడిపై స్కూల్ కు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా స్కూల్ యాజమాన్యం 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయి అంటూ ప్రచారం నిర్వహిస్తూ, బహిరంగంగా ప్లెక్సీ లు వేసి ప్రచారం నిర్వహిస్తూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా 2025-26 విధ్యా సంవత్సరానికి అడ్మిషన్స్ నిర్వహిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను, విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఎడిపై స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎడిపై స్కూల్ కి ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా అక్రమంగా అడ్మిషన్స్ నిర్వహిస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారులు మామూళ్ళ మత్తులో పాఠశాలపై చర్యలకు జంకుతున్నారని వారు ఆరోపించారు. కడప, ప్రొద్దుటూరు లలోని అనుమతులు లేని ఏడిపై పాఠశాలపై ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు చేసర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి, ఆర్. ఎస్. యూ నాయకులు సుహేష్, అఖిల్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు..

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ప్రకటించే వరకు పోరు తప్పదు. - సి.ఐ.టి.యు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి.

వరంగల్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ప్రకటించే వరకు పోరు తప్పదని సి.ఐ.టి.యు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆశాల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు అనుబంధ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన పాదయాత్ర అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ముగిసినది. ముగింపు సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జరిగిన ముగింపు సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చినగారి రాణి, సీనపెల్లి కార్యదర్శి చైతన్య మాట్లాడుతూ తక్షణం ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు కనీస వేతనాలను అమలు చేయాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు నెలకు రూ.18,000/- ఫిక్సిడ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఎస్ఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్, చెల్లించాలని, టార్గెట్లు రద్దు చేయాలని, ప్రతి ఆదివారం, పండగలు సెలవులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, వేతనంతో కూడిన 20 రోజులు క్యాజువల్ సెలవులు, 6 నెలల మెడికల్ సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు పీఆర్ ఎరియర్స్, లెప్రసీ సర్వే, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని, ఆసుపత్రుల్లో రెస్ట్రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఆశా యూనియన్ జిల్లా నాయకులు కవిత, సుమ, మాధవి, పద్మ, మంజుల, రమ, సంధ్య, రమ, రజిత, రేణుక, అరుణ తదితరులు పాల్గొన్నారు.

స్పెయిన్ బృందానికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.

ధర్మవరం: జనవరి 23 స్పెయిన్ దేశస్తులు నిర్వహించిన పదవ అల్ట్రా మరాతాన్ రన్ కార్యక్రమానికి చిగిచెర్ల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆర్ టి టి సంస్థ ఆధ్వర్యంలో స్పెయిన్ దేశస్థులు నిర్వహించిన ఈ కార్యక్రమం చిగిచెర్ల గ్రామం మీదుగా కొనసాగింది. ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ ప్రమీల ఏటీఎల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామస్తులు తప్పట్లతో ఘన స్వాగతం పలికారు. ఈ రన్ లో స్పెయిన్ దేశస్తులు మన్నీలా నుంచి చికిచెర్ల ముష్టూరు మీదుగా బత్తలపల్లికి చేరుకున్నారు. తొలుత చిగిచెర్లలో మహిళలు విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్లేకార్డులు పట్టుకొని హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా స్పెయిన్ దేశస్తులు వెళ్లే రహదారి మార్గంలో రంగురంగుల ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరించి స్వాగతం పలుకుతూ వారికి నమస్కారాలు చేస్తూ కరచాలనముతో తో ముందుకు సాగడముతో ఈ రన్ కార్యక్రమం విజయవంతమైంది. స్పెయిన్ దేశస్తులు మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఈ రన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెయిన్ దేశస్తులతో పాటు ఆర్డిటి సిబ్బంది, మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నాయి.

ఆర్కే వ్యాలీ లో ఘనంగా నేతాజీ జయంతి

వేంపల్లి : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి లోని ఆర్కే వ్యాలీ క్యాంపస్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనిట్ 11 మరియు 14 ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వాలంటీర్లను ఉద్దేశించి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మరియు పరిపాలన అధికారి రవికుమార్ లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించే మార్గంలో ప్రయాణించి ప్రాణాలను అర్పించిన మహోన్నత దేశభక్తుడు నేతాజీ అని కొనియాడారు ఆజాద్ హిందు పౌజ్ అనే ఆర్మీ ని ఏర్పాటు చేసి ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి నేతాజీ అన్నారు నేటి సమాజంలో ప్రతి పౌరుడు దేశభక్తిని మనసులో నింపుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు దేశం కోసం సమాజం కోసం తమ వంతు కృషి చేయాలని తెలిపారు.

లింగాల టిడిపి నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు

లింగాల : లింగాల మండలంలోని లింగాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి,నారా లోకేష్ జన్మదిన వేడుకలు లింగాల గ్రామంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. టిడిపి నాయకులు తిరుపాల్రెడ్డి మాట్లాడుతూ మా నారా లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నానని అన్నారు. అలాగే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మా యువ నాయకులు మా నారా లోకేష్ అన్నకీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రతి సంవత్సరం మా లింగాల గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని ప్రకాష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుపాల్రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాజగోపాల్, బ్రహ్మం, పవన్ కుమార్ రెడ్డి,శివ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాధితులను ఆదుకున్న ఆకుల విజయకుమార్

నార్పల : నార్పల మండల కేంద్రంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో ఆటోలో ఉన్న బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల ఆటో మరియు ఆటోలో ఉన్న స్టీల్ సామాన్లు పూర్తిగా ఖాళీ బూడిద అయిపోయిన విషయం తెలిసిందే. ఈ సంఘటన జరిగిన తర్వాత బాధితుల యొక్క ఆర్థనాదాలకు చలించిపోయి బాధితులకు బాసటగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆకుల విజయ్ కుమార్ అలియాస్ బాబు 5000 రూపాయలను బాధితులకు అందజేసి వారికి బాసటగా నిలిచారు. అంతేకాకుండా బాధితులు తన స్వగ్రామం అయిన ఒంగోలు జిల్లా అద్దంకి మండలానికి వెళ్లడానికి అవసరమయ్యే ఆర్థిక సాయం చేస్తానని బాధితులకు తెలపడం జరిగింది.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూణాలకు సహకరించండి

రణస్థలం : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతీఒక్కరిలో చైతన్యం కావాలని సర్వ శిక్ష అభియాన్ ఎ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ ఎం జనార్ధనరావు కోరారు. గురువారం మండల కేంద్రంలో జనార్ధనరావు గారి అధ్వర్యంలో బాలకార్మికుల డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కిరణిషాపులు, హోటల్స్, మెకానిక్ గ్యారేజీలు పర్సిలించి సంబంధిత యాజమాన్యాలకు బాలకార్మిక వ్యవస్థ గూర్చి అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖాధికారి ఎ. త్రినాథరావు మాట్లాడుతూ ప్రతివిద్యార్థి విదిగా పాఠశాలకు రావాలని ఎవరూ బాలకార్మికులు కాకూడదన్నారు. బడిఈడు బాలబాలికలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. అనంతరం రణస్థలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ ప్రదానోపాధ్యాయులు కె.బోజిరాజు గారి అధ్వర్యంలో నిర్వహించే అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థినీలతో మాట్లాడుతూ మీ బంగారు భవిష్యత్ కి మీరే బాటలు వేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వృత్తి రీత్య ఉన్నత శిఖరాలకు చేరుకొనేందుకు తల్లితండ్రుల ఆలోచనలకు అనుకూలంగా నడుచుకోవాలన్నారు. చైల్డ్ ప్రొటక్షన్ ప్రతినిధి గీతా మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని తమ ప్రవర్తన పట్ల తల్లితండ్రులకు నమ్మకము కలిగించి ఉన్నత చదువులు చదువుకొని బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ అధికారి శ్రీరాములు

సి ఆర్ ఎం టి లు,

యు. శ్రీనివాస్, జె. శ్రీనివాస్, యోగానందం, పాపినాయుడు, జయలక్ష్మి పాఠశాల సిబ్బంది హాస్టల్ వెల్ఫేర్ అధికారులు సుజాత రాముడు తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

రణస్థలం :క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ లి పెద్ద ఎత్తున పాల్గొన్న నియోజకవర్గ కూటమి నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు గారి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గారు కేక్ కట్ చేసి గౌరవ మంత్రి వర్యుల వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్ని ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే గారు తాతకు తగ్గ మనవడిగా, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, తన నాయకత్వ ప్రతిభతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న లోకేశ్ బాబును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అటువంటి నాయకుని ప్రోత్సాహం తో మన నియోజకవర్గాన్ని మోడల్ గా చేసుకునేందుకు అందరి సహకారం అవసరమని, కూటమి లోని పార్టీల నాయకులందరూ కలసి కట్టుగా పనిచేద్దామని, అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామని రాష్ట్రం మొత్తం ఎచ్చెర్ల ను ఆదర్శంగా తీసుకునేలా దుసుకుపోదామని శ్రేణులకు పిలుపునిచ్చారు.

అనాధలకు అండగా నిలవండి

కొత్తచెరువు :శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం మల్లేంపల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించబోయే అనాధ ఆశ్రమముకు మీవంతు సహాయ సహకారాలు అందించాలని ఆశ్రమం వ్యవస్థాపకులు కోరడం జరిగింది ఈ సందర్భంగా ఆశ్రమం వ్యవస్థాపకులు డేవిడ్ మాట్లాడుతూ ఎంతగానో ప్రయాస పడుతూ వృద్దులు అనాధలు చిన్నపిల్లల కోసం నిర్మించబోయే నూతన అనాధ ఆశ్రమకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఏసీబీని రంగంలోకి దించండి.. నిజాలు నిగ్గు తేల్చండి





విజయవాడ, జనవరి 23: ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి విరుచుకుపడ్డారు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి . గురువారం మీడియాతో మాట్లాడుతూ... "అదానీపై చర్యలకు తీసుకునేందుకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాట.. సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటారట. బాబు మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్" అంటూ వ్యాఖ్యలు చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకు వెళ్ళారని ప్రశ్నించారు. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని అడిగారు. అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని.. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువని.. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యారని విమర్శించారు. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని తెలిపారు. ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే, మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు గారు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లే అంటూ మండిపడ్డారు.

మాధవి కేసులో బిగ్ ట్విస్ట్.. పోలీసులు ఏం చెప్పారంటే..

అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యతను మరిచారన్నారు. కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని కూడా రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారు అనే దానికి నిదర్శనమన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారు అనేది నిజమన్నారు. ప్రధాని మోదీ డైరెక్షన్‌లో విషయాన్ని పక్కదారి పట్టించారనేది వాస్తవమన్నారు. "అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయండి. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించండి. నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చండి" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.

స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం.

-నగర మేయర్ మహమ్మద్ వసీం.

అనంతపురం : నగరంలో అన్ని మతాల స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని హెచ్ఎల్ సి కెనాల్ సమీపంలో ఉన్న స్మశానవాటికలో లైట్లు ఏర్పాటు, శుభ్రత పనులను గురువారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ స్మశానవాటికలో సమస్యలపై స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని,శుభ్రతతో పాటు 25 లైట్లు ఏర్పాటు చేశామని త్వరలోనే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు.నగరంలో అన్ని మతాల స్మశానవాటికల అభివృద్ధికి తమ పాలక వర్గం అధిక ప్రాధాన్యత ఇస్తోందనన్నారు.గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రతి యేటా స్మశానవాటికలను శుభ్రం చేయిస్తున్నామన్నారు. స్మశానవాటికలో అంతర్గత రహదారుల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు. జేయన్టీయూ రోడ్ లో ఉన్న హిందూ స్మశానంలో తక్షణమే లైట్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు సైపుల్లా బేగ్,రహంతుల్లా, ఇషాక్,ఈఈ రాధాకృష్ణ, డిఈ ద్రాక్షాయని,ఏఈ సాయినాథ్ బాబు,ఉమా మహేశ్వరి,వైసీపీ నాయకులు హుస్సేన్ పీరా,కాకర్ల శీనాతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పివికేకే ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు - 11 మంది ఎంపిక

స్థానిక రుద్రంపేట పివికెకె పాలిటెక్నిక్ కళాశాలలో నేడు "టోరే టెక్స్ టైల్స్" సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించబడినవి

అనంతపురం రూరల్, : ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి ఎన్ ఎస్ వైభవ్ మాట్లాడుతూ " నేడు పి వి కే కే ఐ టి పాలిటెక్నిక్ కళాశాల యొక్క ఈ ఈ ఈ , మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కొరకు ఈ నియామకాలు నిర్వహించబడినాయని, వీటిలో అన్ని రౌండ్స్ తరువాత చివరిగా 11 మంది పి వి కే కే ఐ టి పాలిటెక్నిక్ విద్యార్థులు ఎంపిక అయ్యారని, వీరిని శ్రీ సిటీ, తిరుపతిలో జూనియర్ సపోర్టింగ్ ఇంజనీర్లుగా నియమిస్తారని, వార్షికాదాయం 2.09 లక్షలు ఉంటుందని తెలియజేశారు. శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ "పాలిటెక్నిక్ విద్యార్థులు బలమైన సాంకేతిక నైపుణ్యాలతో ముందుకు రావడమే ఈ విజయానికి కారణం. ఇవే అవకాశాలు వారికి మంచి భవిష్యత్‌కు దారి చూపుతాయి అని, పివికెకె పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థికి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇస్తూ, వారు ఉద్యోగ మార్కెట్లో పోటీ పడేలా సిద్ధం చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. కళాశాల ట్రెజరర్ మరియు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ "ఎంపికైన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత కష్టపడి జీవితం లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించి వారికి మరియు వారి తల్లిదండ్రులకు శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, అకాడమిక్ డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, సొసైటీ ప్రాంగణ నియామకాల అధికారి బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్..

-మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అనాథ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు..

-వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు..

-తెలుగుమహిళ నాయకురాలు చరిత ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

అనంతపురం, : నగరంలోనీ టిడిపి కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటుపడుతున్న మంచి మనసున్న వ్యక్తి మంత్రి నారా లోకేష్ అని తెలుగుమహిళా నాయకురాలు చరిత తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు పురస్కరించుకొని అనంతపురం నగరంలోని బెరాక అనాథాశ్రమం నందు తెలుగు మహిళ నాయకురాలు చరిత ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ నాయకురాలు చరిత మాట్లాడుతూ నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఈ అనాథ ఆశ్రమంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నారా లోకేష్ కు ఎల్లవేళలా దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది రాష్ట్రం అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త అంజి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ కళాశాల వెంటనే సీజ్ చేయాలి. బీసీ చక్రధర యాదవ్.?

అనంతపురం : స్థానిక తడకలేరు దగ్గర సోమల దొడ్డి గ్రామీణ సమీపం లో నారాయణ కళాశాలను సీజ్ చేయాలని మరియు అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓని సస్పెండ్ చేయాలని విద్యార్థి మృతికి పరోక్షంగా కారమైనటువంటి ఆర్ఐఓ గారిని కఠినంగా శిక్షించాలని.. పలుమార్లు విద్యార్థి సంఘాలు ఆర్ఐఓ గారికి జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఆర్.ఐ.ఓ గారు అత్తగారింటికి వెళ్లిన అల్లుడు లా ముందస్తు సమాచారంతో ఎంక్వయిరీ ఆఫీసర్గా వెళ్తున్న ఆర్ఐఓ కి కార్పొరేట్ వ్యవస్థలకి మధ్య ఒప్పందాలపై విజిలెన్స్ మరియు ఏసీబీ డిపార్ట్మెంట్ వారికి ఎంక్వయిరీ వేసి ఆర్ఐఓ అక్రమ ఆస్తులను సీజ్ చేయాలని నారాయణ చైతన్య కళాశాలల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని సమాజ్ వాది స్టూడెంట్ ఫెడరేషన్ బి.సి చక్రధర్ యాదవ్ డిమాండ్ చేశారు. నారాయణ కళాశాలలో జరిగినటువంటి దారుణం గతంలో జరిగినటువంటి దారుణాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే నారాయణ కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని అదేవిధంగా పలుమార్లు ఫిర్యాదులు అందినప్పటికీ నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరిస్తున్న ఆర్ఐఓ గారిని సస్పెండ్ చేస్తూ అతని అక్రమాలపై ఎంక్వయిరీ చేయాలని కోరుతున్నాము ప్రతి ఫిర్యాదుకు తను ఆర్ఐఓ గా ఎంక్వయిరీ ఆఫీసర్గా వెళ్ళిన ప్రతిసారి ముందుగా ఇంటిమేషన్ ఇస్తూ దాన్ని ఎంక్వయిరీ గా కాకుండా అత్తగారింటికి పోయిన అల్లుడు లా కార్పొరేట్ వ్యవస్థతో కుమ్మక్కై విద్యార్థులలో మరణాలకు పరోక్షంగా కారణమవుతున్న ఈ అవినీతి ఆర్.ఐ.ఓ గారిని వెంటనే సస్పెండ్ చేయాలని అదేవిధంగా అతని అక్రమ ఆస్తులు పై సమగ్ర విచారణ విజిలెన్స్ డిపార్ట్మెంట్ లేదా ఏసీబీ వారికి అప్పజెప్పాలని గౌరవ జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాము అదేవిధంగా నారాయణ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేనిపక్షంలో దసలు వారిగా ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాము.

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు.

అనంతపురం : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు 2025 లో భాగంగా ఈరోజు జిల్లాలో గల 37 బ్లాక్ స్పాట్లను పోలిస్ , రవాణా, ఇంజినీరింగ్ విభాగాలు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా ఆయా బ్లాక్ స్పాట్లను అభివృద్ధి చేయడానికి మరియు మరల ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలను అన్ని శాఖల అధికారులతో కలిపి తనిఖీ చేసి, సంభందిత నివేదికను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ నెల 31 న జరిగే జిల్లా రహదారి భద్రత కమిటీ ముందు సమర్పిస్తామని ఉప రవాణా కమిషనర్ వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా తాడిపత్రి ప్రాంతంలో ఉప రవాణా కమిషనర్ వీర్రాజు మరియు అనంతపురం ప్రాంతంలో ఆర్టీవో రమేష్ తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖకు చెందిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆయా ప్రాంతాల పోలీసు ఇన్స్పెక్టర్లు, నేషనల్ హైవే అథారిటీ నుండి భరత్, నేషనల్ హైవేస్ నుండి ఆయా ప్రాంతాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

వందేళ్లైనా పరిటాల రవి పేరు వినిపిస్తూనే ఉంటుంది.

-రవి మరణించి 20ఏళ్లైనా అభిమానులు.. నేటికీ గుండెల్లో పెట్టుకున్నారు.

-జనవరి 24వ తేదీ.. శుక్రవారం జరిగే వర్ధంతి కార్యక్రమానికి తరలిరండి.

-అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ పిలుపు.

-వర్ధంతి కోసం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు.

-మూడు రాష్ట్రాల నుంచి తరలి రానున్న అభిమానులు.

రామగిరి: వందేళ్లైనా పరిటాల రవి అనే పేరు ఈ ప్రాంతంలో ప్రతి ధ్వనిస్తూనే ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,

పరిటాల శ్రీరామ్ అన్నారు. శుక్రవారం రోజు జరిగే రవి 20వ వర్ధంతికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. గురువారం వర్ధంతికి సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి అభిమానులు తరలి రానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఎంత మంది వచ్చినా అందరికీ భోజనం అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభిమానులు, కార్యకర్తలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు రానున్న నేపథ్యంలో భద్రత, వాహనాల పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోవైపు పరిటాల ఘాట్ ను వివిధ రకాల పూలతో అందంగా మార్చేశారు. నిమ్మలకుంట కళాకారుల చేత తోలు బొమ్మలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు.

పరిటాల సునీతతో పాటు శ్రీరామ్ ఏర్పాట్లను చూశారు. పరిటాల సునీత, శ్రీరామ్ తో పాటు పరిటాల రవి కోడళ్లు పరిటాల జ్ఞాన, పరిటాల తేజస్వి లు వంటల్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు

చేసిన పొయ్యిల వద్ద పూజలు చేసి.. వంటకాల తయారీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ జనవరి మాసం ప్రారంభమైందంటే.. మా మనసు ఏదో వెలితిగా ఉంటుందన్నారు. సంక్రాంతి పండుగ రోజు పరిటాల రవి ఎంతో బాగా జరిపే వారని.. పిల్లలందరితో సరదాగా ఉండేవారన్నారు. సరిగ్గా వారం రోజుల తర్వాతే ఆయన హత్యకు గురి కావడాన్ని తాము ఇప్పటికీ మరచిపోలేక పోతు న్నామన్నారు అందుకే ఈనెలంతా మాకు ఒక వేదన ఉంటుందన్నారు. కానీ ఇంత మంది అభిమానులు తరలి వచ్చి రవి చేసిన మంచి కార్యక్రమాలు చెబుతుంటే కాస్త సంతోషంగా ఉంటుందన్నారు. ఆయన మాపై పెద్ద బాధ్యతలు పెట్టారని.. వాటిని నెరవేర్చే దిశగా

చివరి వరకు పని చేస్తామన్నారు. ఎన్టీఆర్, పరిటాల రవి వంటి వారు బ్రతికినన్ని రోజులు ప్రజల కోసమే కష్టపడ్డారని.. అలాంటి వ్యక్తులను మరో వందేళ్లు అయినా మరువలేరన్నారు. మరోవైపు పరిటాల

శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి ఏటా కంటే ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా అభిమానులు తరలివచ్చే అవకాశం ఉందని.. వారు ఎక్కడా ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ధర్మవరం మండలం నిమ్మలకుంట తోలుబొమ్మలాట, తెలంగాణ జానపద గేయాలు వంటి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆయన భౌతికంగా లేరన్న బాధ నేటికీ చాలా బలంగా ఉందన్నారు. పరిటాల రవి లేనప్పటికీ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ఇంకా మాతోనే ఉన్నాయన్నారు. తాము చివరి వరకు వాటి కోసమే పని చేస్తామన్నారు. వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా రావాలని.. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

జిల్లాలోని అధికారులందరూ క్రమశిక్షణతో పని చేయాలి.

-జిల్లాలో బాల్య వివాహాలు ఒక్కటీ జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

అనంతపురం, : జిల్లాలోని అధికారులందరూ క్రమశిక్షణతో పని చేయాలని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కౌమార సాధికారత మరియు బాల్య వివాహాల నివారణపై జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

మిషన్ శక్తి కిషోరి వికాసంలో భాగంగా అనంత బాలికల స్వీయ రక్షణా కార్యక్రమంలో జిల్లాలోని 100 పాఠశాలలో సుమారు 50 వేల మంది బాలికలు స్వయ రక్షణ నైపుణ్యాలు, సెల్ఫ్ అవేర్నెస్, మానసిక సాధికారత మరియు ఓవరాల్ డెవలప్మెంట్ అనే అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలను రెండో ఫేస్ ఈరోజు నుండి మొదలుపెట్టడం జరిగిందన్నారు. అందులో కౌమార బాలికలకు సంబంధించి యూనిసెఫ్ వారు రూపొందించి జిల్లాలకు పంపిన పుస్తకాలను ఇలాంటి అవగాహన కార్యక్రమాలలోని పిల్లలకు తెలియజేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలకు సంబంధించి జూలై 2023 నుండి ప్రస్తుతం వరకు 544 కేసులు వచ్చాయని, వాటిలో 534 నిరోధించబడ్డాయని, 10 కేసులలో ఎఫ్ఐఆర్ చేయడమైనదని, దీనికి సంబంధించి 28 మందిని బైండోవర్ చేయవలసి ఉండగా, 24 మందిని మాత్రమే బైండోవర్ చేశారని, మిగతా వారిని ఎందుకు చేయలేదని, వారిని త్వరితగతిన వారిని అదుపులోకి తీసుకోవాలని, అదేవిధంగా బాల్య వివాహాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విలేజ్ లెవెల్ చైల్డ్ మ్యారేజ్ ప్రొబిషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను గ్రామస్థాయిలో 15 రోజుల లోపల ఐసిడిఎస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీనేజ్ వయసులో గర్భాధారణ జరగడం వలన జరిగే అనర్థాలను స్కూలు మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు.గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన మరికొన్ని పనులను ఎందుకు పూర్తి చేయలేదని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే సమీక్ష సమావేశానికి సంబంధించిన ప్రతి ఒక్క సభ్యులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఇలాంటి పొరపాట్లు చేస్తే ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐసిడిఎస్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డిఎంఎహెచ్ఓ డా.ఈబి.దేవి, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి సూర్య ప్రతాపరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ ఎసిడిఓ వనజాక్షి, డిపిఓ, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా పరిషత్, ఎన్జీవోలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి .

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్.

పుట్టపర్తి, : కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారంకలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ పీడీ ఎన్ హెచ్ , ఎన్ హెచ్ ఎ ఐ,రైల్వేలు మరియు ఆర్ అండ్ బి,అటవీ శాఖ, చిన్న నీటిపారుదల, భూ సేకరణ, పలు అంశాలపై సమీక్షించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 716:అనుబంధాలు మరియు పెండింగ్ సమస్యలను ఒక వారంలోపు పరిష్కరించాలి. భూ సమస్యపై ఎలాంటి సందేహాలు ఉన్న జాయింట్ కలెక్టర్, సంబంధిత ఆర్డీవోలు దృష్టికి తీసుకుని పోయి కొన్ని సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మార్వోలను ఆదేశించాయి.716%+% క్రింద కదిరి రెడ్డివారి పల్లి గ్రామ గంగమ్మ ఆలయం, ఆర్డివో.కదిరి వద్ద పెండింగ్‌లో ఆస్తి. అనుబంధాలు మరియు పెండింగ్ సమస్యలను ఒక వారంలోపు పరిష్కరించాలి ఆదేశించారు గాజుకుంటపల్లి గ్రామం ఆలయం ఆర్ ఎస్ ఆర్,భూమి సమస్యను సందర్శించి సమస్యను పరిష్కరించాలని జాతీయ రోడ్ అధికారులను ఆదేశించారు ప్యాకేజీ-2 సమస్యలన్నింటినీ తదుపరి సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారుకదిరి కోర్టులో పెండింగ్‌లో ఉన్న 16 ఎకరాల భూమి. మండల వారీగా జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు సమర్పించాలి.కాంట్రాక్టర్లు సీడీ పనులు ప్రారంభించాలి.ఎన్ హెచ్,342:

ప్యాకేజీ 1:

వేలూరి వెంకటరమణ 1026-2 సర్వే నంబర్ సంబంధిత అధికారులు తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలని ఆదేశించారుబుక్కపట్నం మండలం సిద్ధరాంపురం గ్రామం సిమ్లా నాయక్ పెండింగ్‌లో ఉన్న అనుబంధాలు. పెండింగ్ నివేదికను రేపు ఉదయం తహశీల్దార్‌కు సమర్పించాలని ఆదేశించారు. ఈ కేసును సరిగ్గా తనిఖీ చేసి, ప్రొసీడింగ్ నివేదికను జారీ చేసిన తర్వాత మొత్తాన్ని పాస్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ పీడీ,అశోక్ రెడ్డి డి ఈ గిడ్డయ్య, నేషనల్ హైవే మేనేజర్ ముత్యాలరావు, ఏపీ మైన్స్ అధికారి పెద్దిరెడ్డి, భూసేకరణ విభాగం అధికారులు , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె పోలీసు స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-44 పై ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాలను తనిఖీ చేసిన పోలీసులు, ఆర్టీఏ అధికారులు.

అనంతపురం : జిల్లా ఎస్పీ,పి.జగదీష్ ఆదేశాలతో జాతీయ రహదారి మాసోత్సవాలు-2025 లో భాగంగా ఈరోజు గార్లదిన్నె పోలీసులు మరియు ఆర్టీఏ అధికారులు సంయుక్తంగా జాతీయ రహదారి- 44 పై ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాలను సందర్శించారు. గార్లదిన్నె ఎస్సై గౌస్ మరియు ఎం.వి.ఐ సునీత ఆధ్వర్యంలో పోలీసు, ఆర్టీఏ సిబ్బంది తరిమెల క్రాస్, తలగాసిపల్లి బ్లాక్ స్పాట్స్ ను చెక్ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఆయా ప్రాంతాలలో చేపట్టాల్సిన మరియు అవసరమైన చర్యలను గుర్తించారు. సైన్ బోర్డులు, కాషన్ బోర్డులు, రోడ్ బేరియర్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, క్యాట్ ఐస్, బ్లింకింగ్ స్టడ్స్, కన్వెక్స్ మిర్రర్,వీటిల్లో ఏవి అవసరమో గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..

గుత్తి.: గుత్తి మరియు గుత్తి ఫోర్ట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర్ ఐ హాస్పిటల్ మరియు లయన్ డాక్టర్ యం. విరుపాక్షి రెడ్డి విడిజి2 లయన్స్ క్లబ్ ఆఫ్ గుత్తి 316జె సహకారంతో గురువారం గుత్తి పట్టణంలోని స్థానిక విరుపాక్ష రెడ్డి ఫంక్షన్ హాలు నందు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమం ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 3గంటల వరకు రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు.. గుత్తి నలుమూలల నుంచి పెద్దఎత్తున రోగులు తరలివచ్చారు.. ఇందులో మొత్తం 150మంది రోగులు నమోదు చేసుకోగా 42మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు.. వీరిని బెంగళూరు శంకర్ ఐ కంటి హాస్పిటల్కి తీసుకెళ్లి కంటి ఆపరేషన్లు చేసి సురక్షితంగా ఇంటికి పంపుతారు.. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న 10మందికి కళ్ళ అద్దాలు ఉచితంగా అందజేశారు..అనంతరం రోగులందరికి అన్నదానం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో లయన్ టి. శ్రీనివాసులు ప్రెసిడెంట్ లయన్స్ క్లబ్ గుత్తి, లయన్ వెంకప్ప ప్రెసిడెంట్ గుత్తి ఫోర్ట్ లయన్స్ క్లబ్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

అనంతను కలిసిన అనుబంధ విభాగాల అధ్యక్షులు.

అనంతపురం,: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నియామకాలు కొనసాగుతున్నాయి. తాజాగా వైయస్సార్ సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కసిరెడ్డి కేశవరెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు కైలాష్, అంగన్వాడీ విభాగం అధ్యక్షులు లావణ్య, దివ్యాంగుల విభాగం అధ్యక్షులు ఎస్.కే. కాలేష్ లు గురువారం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెల్తూ, పార్టీ బలోపేతంకు కృషి చేయాలని సూచించారు.

పెరవలి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక

సంపాదకీయం

రేషన్ కార్డులు అర్హులకు దక్కినపుడే ఆహారభద్రత!

రాష్ట్రంలో జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం మళ్ళీ ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుంటామని, గతంలో ప్రజాపాలనలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను కూడా పరిగణనలో పెట్టుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామనీ, ఇకపై అర్హులకు ఆహార భద్రత కార్డుగా ఇచ్చే స్మార్ట్ కార్డ్ వాడి రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకోవచ్చని కూడా నిర్ణయించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్ అందిస్తున్న వివరాల ప్రకారం అంత్యోదయ అన్న యోజన, అన్నపూర్ణ కార్డులు సహా మొత్తం రేషన్ కార్డుల ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుత రాష్ట్ర జనాభా 3,81,00,000 మందిలో 2,81,63,759 మంది రేషన్ లబ్ధిదారులుగా ఉన్నారు. జీడీపీ, జీఎస్‌డీపీ ఆధారిత ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వాలు చెప్పుకున్నప్పటికీ, దేశంలో పేదరికం, ఆకలి, నిరుద్యోగం తగ్గడం లేదు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు మన దేశం ఇంకా చాలా దూరంలో ఉంది. దేశంలో, రాష్ట్రంలో అనారోగ్య మరణాలు, అకాల మరణాలు పెరిగిపోతున్నాయి. స్త్రీలలో, పిల్లల్లో రక్తహీనత పెరుగుతున్నది. ఆహార భద్రత చట్టం కింద కార్బోహైడ్రేట్స్ అందించడానికి బియ్యం, గోధుమల లాంటివి నెలకు ఐదు కిలోలు ఉచితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేస్తున్నప్పటికీ, నిజమైన పోషకాహార భద్రత మెజారిటీ ప్రజలకు ఇప్పటికీ అందడం లేదు. భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లక్షల కోట్లు ఖర్చు పెట్టి, ప్రజలకు చవక ధరలకు ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, దేశ జీడీపీలో ఆహార సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఖర్చు వాటా 2014-15లో 0.9 శాతం కాగా, అది 2024 -25 నాటికి 0.6 శాతానికి పడిపోయింది. కరోనా కాలంలో ఒక్క సంవత్సరం 2020-21లో మాత్రమే అది జీడీపీలో 2.7 శాతానికి చేరింది. నిజానికి కేంద్ర ప్రభుత్వం జీడీపీలో కనీసం 5 శాతం కేటాయించినా అన్ని ముఖ్యమైన ఆహార ఉత్పత్తులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సబ్సిడీ ధరలపై అందించవచ్చు. సమగ్ర కుటుంబ సర్వే నివేదికపై మార్చి 2019లో ప్రభుత్వ ప్రెజెంటేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు పొందడానికి అర్హులు ఎవరంటే దళిత కుటుంబాలుబీ అత్యంత వెనుకబడిన ఆదివాసీ తెగల కుటుంబాలుబీ ఇతర గిరిజన కుటుంబాలుబీ దినసరి కూలీ కుటుంబాలుబీ ఇంట్లో ఒక్క గది మాత్రమే ఉన్న కుటుంబాలుబీ మట్టితో కట్టిన ఇల్లు, తాత్కాలిక షెల్టర్, పాక్షికంగా ధ్వంసం అయిన రెండు గదుల ఇల్లు ఉన్న కుటుంబాలుబీ అనాథలు, వికలాంగులు ఉన్న కుటుంబాలు, శాశ్వత నివాసం లేని సంచార జాతుల కుటుంబాలుబీ ఇతర చోట్ల శాశ్వత నివాసం ఉన్న సంచార జాతులుబీ ఇప్పటికీ వృత్తిలో ఉన్న చేతి వృత్తుల కళాకారులు. ఆహార భద్రత రేషన్ కార్డు మంజూరు చేయడానికి ప్రధాన మార్గదర్శకం గ్రామీణ ప్రాంతంలో లక్షన్నర లోపు ఆదాయంబీ పట్టణ, నగర ప్రాంతాలలో 2 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండడం. ఈ ఆదాయాన్ని నిర్ధారించడానికి ప్రాతిపదిక రెవెన్యూ శాఖ అధికారులు ఎంక్వైరీ చేసి ఆదాయ సర్టిఫికెట్ జారీ చేయటం. కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం కాకుండా, ఈ అధికారులకు మరో రూపంలో కుటుంబ ఆదాయాన్ని తెలుసుకునే మార్గమేమీ లేదు. రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి, ఒక కుటుంబానికి అతి తక్కువ ఆదాయం చూపిస్తూ ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ చేస్తే దానికి ఎంత క్రెడిబిలిటీ ఉన్నట్లు? తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రైవేట్ రంగ సంస్థలలో ముఖ్యంగా వివిధ వ్యాపార, వాణిజ్య, సేవా రంగ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న దశలో నెలసరి వేతనంపై ఆధారపడి బతుకుతున్న వారి సంఖ్యపై ఎవరికీ స్పష్టత లేదు. అలాగే వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యపై కూడా స్పష్టత లేదు. వివిధ రాష్ట్రాల నుండీ తెలంగాణకు తరలివస్తున్న వలస కార్మికుల వివరాలను నమోదు చేసే యంత్రాంగం, విధానం కూడా లేదు. ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాలలో ప్రైవేట్ రంగంలో కార్మికుల, ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, వారికి ఆయా సంస్థలలో నియామక పత్రాలు, వేతన రసీదులు, సాంఘిక సంక్షేమ పథకాలు ఉండవు. పని గంటలు, సెలవులు కూడా నిర్దిష్టంగా ఉండవు. అదనపు పని గంటలు పని చేస్తే, అదనపు వేతనం చెల్లిస్తారన్న గ్యారంటీ లేదు. ఇవన్నీ ప్రైవేట్ రంగ ఉద్యోగులకు, కార్మికులకు అందేలా చూడాల్సిన బాధ్యత కార్మిక శాఖపై ఉంది. కానీ గత మూడు దశాబ్దాలుగా కార్మిక శాఖ ఆ బాధ్యత తనది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నది.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందుతున్న వారి ఆదాయాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఎంత మాత్రం లేదు. కాబట్టి రేషన్ కార్డు కావాలనుకున్న ప్రతి కుటుంబం మార్గదర్శకాలకు అనుగుణంగా స్వయం ప్రకటిత డిక్లరేషన్‌తో, ఆదాయం చెప్పి దరఖాస్తు చేసుకుంటున్నది. ఆయా కుటుంబాల వద్దకు ఎంక్వైరీకి వెళ్ళిన రెవెన్యూ సిబ్బంది, తమ విచక్షణతో దానిని ఆమోదించడమో తిరస్కరించడమో చేస్తున్నారు.

డయాబెటిస్ ఉందా..? అయితే ఈ పండ్లను తినండి..

షుగర్ దెబ్బకు దిగి వస్తుంది..!

ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ చాలా మందికి వస్తోంది. అస్తవ్యస్తమైన జీవన విధానం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా ఆందోళన బారిన పడుతున్నారు. దీంతోపాటు ఒత్తిడి కూడా తీవ్రంగా ఉంటోంది. ఇవి డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు అవుతాయి. అలాగే ఆహారపు అలవాట్లు కూడా డయాబెటిస్ వచ్చేందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే షుగర్ వచ్చినవారు డాక్టర్ సలహా మేరకు మందులను వాడడంతోపాటు ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

బెర్రీలు..

బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్లాక్ బెర్రీలు తదితర బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువగానే ఉంటుంది. అంటే ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవన్నమాట. కనుక ఈ బెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపులోకి తేవచ్చు. అలాగే రోజుకు ఒక యాపిల్ పండును తినడం వల్ల కూడా షుగర్ తగ్గుతుంది. యాపిల్ పండ్లలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక షుగర్‌ను తగ్గించేందుకు యాపిల్ పండ్లను కూడా తినవచ్చు.

చెర్రీ పండ్లు..

పియర్స్ అనే పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక ఈ పండ్లను తింటున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే నారింజ, గ్రేప్ ఫ్రూట్, నిమ్మ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలో విటమిన్ సి, సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అలాగే చెర్రీ పండ్లను కూడా తినవచ్చు. ఇవి తియ్యగా ఉంటాయి కానీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయి.

కివి పండ్లు..

పీచ్ అనే పండ్లలో ఫైబర్, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. కాబట్టి ఈ పండ్లను తింటున్నా కూడా డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. అదేవిధంగా ప్లమ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అలాగే షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు కివి పండ్లను కూడా తినవచ్చు. ఈ పండ్లలో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. కనుక షుగర్ పేషెంట్లకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ద్రాక్షలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఇలా పలు రకాల పండ్లను తరచూ తింటుంటే డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

తక్కువ పెట్టుబడితో.. రోజుకు రూ.10 వేలు లాభం

ప్రభుత్వ ఉద్యోగాలా లేవు. ప్రైవేట్ ఉద్యోగాలు ఉన్నా.. వాటికి ఎక్కడ చూసినా.. విపరీతమైన పోటీ ఉంది.. ఉంటోంది. దీంతో సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించుకొందామా? అంటే.. వాటిని ప్రారంభిస్తే.. నష్టాలు వస్తాయేమో అనే మీమాసం... పలువురిని టెన్షన్ పెడుతోంది. అలాంటి వేళ.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే వ్యాపారాలు కొన్ని ఉన్నాయి. అంతేకాదు.. ఓ వేళ మీరు వ్యాపారం ప్రారంభిస్తే.. ప్రభుత్వం సైతం మీకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తుంది. అదే గొర్రెల పెంపకం వ్యాపారం. ప్రస్తుత వేళ.. ఈ వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉంది. అంతేకాదు.. అతి పెద్ద వ్యాపారంగా కూడా ఎదిగింది. దీనిలో ఓ ప్రత్యేకత సంతరించుకొంది. ఇందులో నష్టం చాలా తక్కువగా ఉంటుంది. గొర్రెల మాంసం, పాలకు మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అందువల్ల ఈ వ్యాపారంలోని లాభాలు అధికంగా ఉంటాయి. నష్టాలు చాలా స్వల్పంగా ఉంటాయని ఈ వ్యాపారం చేసిన వారు చెబుతారు. గొర్రెల మాంసంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే గొర్రె పాలలో అధిక ఔషధ గుణాలు ఉంటాయి.ఇక గొర్రెల కాళ్ల నుంచి ఎన్నో రకాల ఉత్పత్తులు తయారవుతాయి. దీంతో గొర్రెల వ్యాపారంతో భారీగా నగదు సంపాదించవచ్చు. కానీ ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలంటే.. సరైన అవగాహన ఉండాలి. లేకుంటే నష్టాల పాలయ్యే అవకాశాలే ఎక్కువ. గొర్రెల పెంపకంలో కొన్ని మెళకువలు: వీటి పెంపకంలో కొన్ని మెళకువలు పాటించాల్సి ఉంటుంది. వాటిని జాగ్రత్తగా పాటిస్తే.. మంచి ఆదాయం సమకూరుకోవచ్చు. ఓ వేళ గొర్రెలను పెంచుతోంటే.. వాటిని తరచు శుభ్రం చేయాలి. వాటికి ఫెనైల్ లేదా డిజిన్ఫెక్టెంట్ స్ప్రే చేయడం ద్వారా గొర్రెలను సంక్రమణాల నుంచి రక్షించవచ్చు. శుభ్రతే.. గొర్రెలకు వ్యాధుల నుంచి కాపాడుతోంది. ఇక గొర్రెలను చలికాలంలో చాలా ప్రత్యేకంగా చూసుకోవాల్సి ఉంది. చల్లని వాతావరణంలో గొర్రెలను వేడిగా ఉంచేందుకు... నేలపై పసుపు చల్లి.. నీటి నుంచి వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి గోడలకు రంగ వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా హానికరమన సూక్షజీవాలను తొలగించవచ్చు. దీని ద్వారా గొర్రెలకు వేగంగా వ్యాధులు సంక్రమించవు. ఇక గొర్రెల వయస్సు, బరువు ప్రకారం.. పోషకాహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. చలికాలంలో వాటికి రోగనిరోధక శక్తిని పెంచేందుకు బలవర్ధకమైన ఆహారం అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మటన్‌కు భారీగా డిమాండ్ ఉంది. అటువంటి పరిస్థితుల్లో.. ఈ వ్యాపారాన్ని చేపట్టేందుకు అత్యధికులు ఆసక్తి కనబరుస్తున్నారు. గొర్రెల పెంపకంలో మంచి సంరక్షణ, సరైన పోషకాహారం ఇవ్వడం ద్వారా ఇది రైతుల కోసం ఒక స్థిర ఆదాయ వనరుగా మారుతోంది. నిపుణుల సూచనలను పాటించడం ద్వారా గొర్రెల పెంపకం మరింత లాభసాటిగా మారుతోంది. ఈ వ్యాపారం వల్ల స్వల్ప వ్యవధిలో.. అధిక మొత్తంలో నగదు సంపాదించే అవకాశం ఉంది. అదీకాక ఈ గొర్రెల వ్యాపారం ప్రారంభించాలను కొంటే.. బ్యాంకులకు కానీ.. పశు

బార్లీ గింజలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి..

చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!

ఆరోగ్యంగా ఉండేందుకు అందరూ రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం తినడంతోపాటు రోజూ యోగా లేదా వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం చేస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే ఎలాంటి వ్యాధులు రాకుండా 100 ఏళ్లు జీవించవచ్చని చాలా మందికి అర్థం అవుతోంది. అందుకనే ఆరోగ్యకరమైన మార్గాల వైపు చూస్తున్నారు. అయితే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పలు రకాల ఆహారాలు కూడా ఎంతగానో దోహదపడతాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు అనేక విధాలుగా మేలు జరుగుతుంది. అయితే అలాంటి ఆహారాలు మనకు అందుబాటులోనే ఉన్నాయి. కానీ చాలా మందికి వాటి గురించి తెలియదు. వాటిల్లో బార్లీ గింజలు కూడా ముఖ్యమైనవే అని చెప్పవచ్చు.

మలబద్ధకం తగ్గుతుంది..

బార్లీ గింజలు మనకు మార్కెట్‌లో లభిస్తాయి. వీటిని బీర్ తయారీకి ఉపయోగిస్తారని అందరికీ తెలిసిందే. అయితే బార్లీ గింజలను నీటిలో మరిగించి ఆ నీళ్లను రోజూ తాగుతుంటే ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. బార్లీ గింజలను గుప్పెడు తీసుకుని 2 గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. అనంతరం ఈ నీళ్లను వడకట్టి ఒక గ్లాస్ మోతాదులో రోజూ ఉదయం, సాయంత్రం తాగాలి. రెండు సార్లు తాగలేమని అనుకునేవారు రోజుకు 1 గ్లాస్ తాగవచ్చు. బార్లీ గింజల నీళ్లు చప్పగా ఉంటాయి. కనుక రుచి కోసం ఆ నీటిలో తేనె, నిమ్మరసం వంటివి కలిపి కూడా తాగవచ్చు. ఇలా బార్లీ గింజల నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది.

హార్ట్ ఎటాక్ రాదు..

బార్లీ గింజల నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. బార్లీ గింజల నీళ్లను సేవిస్తుంటే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అలాగే ఈ నీళ్లను సేవిస్తుండడం వల్ల షుగర్ లెవల్స్‌ను కూడా తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి బార్లీ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ తాగితే ఎంతగానో ఫలితం ఉంటుంది.

అధిక బరువు తగ్గుతారు..

అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి బార్లీ నీళ్లు ఒక వరం అనే చెప్పవచ్చు. ఈ నీటిని సేవించడం వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారికి కూడా బార్లీ నీళ్లు ఎంతో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ నీళ్లను రోజూ సేవిస్తుంటే కిడ్నీల్లోని రాళ్లు కరిగిపోతాయి. డీహైడ్రేషన్ సమస్యకు బార్లీ గింజల నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. శరీరంలో ద్రవాలు ఎక్కువగా లేక తరచూ డీహైడ్రేషన్ బారిన పడేవారు రోజూ ఉదయం బార్లీ నీళ్లను తాగితే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఇలా బార్లీ గింజల నీళ్లను రోజూ తాగడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ నీళ్లను రోజూ సేవించడం మరిచిపోకండి.

గుండె పోటు రాదు..

అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. అల్లం నీళ్లను రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ సైతం తగ్గుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది.

జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో అల్లం ఎంతగానో పనిచేస్తుంది. అల్లం నీళ్లను రోజూ తాగుతుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట తగ్గుతుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అయి కణాలు రక్షించబడతాయి.

కరాసవలస పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలు

సాలూరు నియోజకవర్గం : మన్యం జిల్లా.. ఈరోజు సాలూరు మండలం కరాసవలస పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని పశు వైద్యాధికారి కే ప్రభాకర్ తెలియజేశారు. మేకలు గొర్రెలు నాలు మందులు ఇవ్వడంతోపాటు ఆవులు గేదలు చూడు తనిఖీలు గర్భకోస వ్యాధులకు నివారణకు మందులు నాలు మందులు ఇవ్వడం జరిగిందని ఈ వ్యాధులపై రైతులుకు అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏడీ సన్యాసినాయుడు తో పాటు సర్పంచ్ గ్రామ పశు వైద్య సహాయకులు పాల్గొనడం జరిగింది.

ఉపాధి హామీ పనులు వెంటనే చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు సంయుక్తంగా నిరసన

పాచిపెంట : మన్యం జిల్లా..ఉపాధి హామీ పనులు వెంటనే చేపట్టాలని ప్రజలకు వలసల నివారణ చర్యలు చేపట్టే ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుర్రు రామారావు సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో పాచిపెంట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇప్పటికే పనులు లేక ఏజెన్సీ మైదాన ప్రాంతాలని తేడా లేకుండా పనులు కోసం పొట్ట చేత పట్టుకుని వలసలు పోతున్నారని జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని సమగ్రవంతంగా అమలు చేసి వలసల నివారణ చర్యలు చేపట్టాలని గతంలో జరిగిన తప్పిదాలను సవరించి కేరళ తరహాలో రోజు కూలి 650 రూపాయలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టి కూలీలను ఆదుకోవాలని అన్నారు. పనులు చేసే చోట అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ఉపాధి హామీ చట్టానికి కావలసినటువంటి బడ్జెట్ కేటాయింపులు తగ్గించేసి గిట్టుబాటు లేకుండా చేస్తుందని ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకునే ఉపాధి చట్టాన్ని సమగ్రంగా అమలు చేసే విధంగా కేరళ రాష్ట్రం ముందుందని అదే పద్ధతిలో దేశవ్యాప్తంగా గిట్టుబాటు కూలి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలందరూ కూడా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటాలకి ఉద్యమాల్లో కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర కళ్యాణ్ మరిరామయ గన్నెల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్స్ డేను ఘనంగా నిర్వహించాలాన్న తాసిల్దార్ రవి

పాచిపెంట : మన్యం జిల్లా.. ఈనెల 25న జాతీయ ఓటర్ దినోత్సవం ఘనముగా నిర్వహించాలన్న పాచిపెంట మండల తాసిల్దారు రవి. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల బూతు స్థాయి అధికారులతో పాటు బిఎల్వోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశం లో మాట్లాడుతూ 25వ తేదీన జాతీయ వాటర్స్ డే దినోత్సవం సందర్భంగా వివిధ బూత్ స్థాయిలో వేడుకలు జరపాలని పాఠశాల విద్యార్థులతో మానవహారం నిర్వహిస్తూ వివిధ రకాలైన ఎస్సే రైటింగ్, ముగ్గుల పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయాలని తెలియజేస్తూ ప్రతి బూతు పరిధిలో ఒక సీనియర్ వాటర్ కు సన్మానాన్ని ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ఓటర్ లో చైతన్యం కలిగించడం కోసం ఏర్పరచమని తాసిల్దార్ రవి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల తాసిల్దార్ రవితో పాటు డిప్యూటీ తాసిల్దారు చంద్రశేఖర్ ,ఎంఈఓ 1 ,ఎంఈఓ 2, సీనియర్ అసిస్టెంట్ పాంచాలి తిరుమల రావు, తో పాటు బిఎల్వోలు పాల్గొన్నారు.

నారా లోకేష్ పుట్టినరోజు సంబరాలు

సాలూరు నియోజకవర్గం : మన్యం జిల్లా.. ఈరోజు సాలూరు నియోజకవర్గం లో మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి గారు మరియు ఎమ్మెల్యే ఆర్ పి భంజుదేవ్ గారి ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బర్త్డే కేక్ ని కట్ చేసి సంబరాలు చేసుకున్న మంత్రి సంధ్యారాణి ఎమ్మెల్యే భందేవ్.ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేసిన నాయకులకి కార్యకర్తలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన మంత్రి సంధ్యారాణి మరియు ఎమ్మెల్యే ఆర్ పి భంజ్ దేవ్.

మంత్రి కొండపల్లికి విద్యుత్ ఉద్యోగుల వినతి

గజపతినగరం : విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు గురువారం సాయంత్రం గజపతినగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి రాష్ట్రాల ఐ.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షులు బి.ఎస్.ఏ కృష్ణ ఆధ్వర్యంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసు ను కలిసి వినతి పత్రం అందజేశారు. 2024 జనవరి, జూలై లో, జనవరి 2025 సంవత్సరాల్లో రావలసిన మూడు డి ఏ లను చెల్లించాలని, 1999 ఫిబ్రవరి నెల తర్వాత ట్రాన్స్కో లో చేరిన ఉద్యోగులందరికీ పింఛను సదుపాయం వర్తింపజేయాలని కోరారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లు శంకరరావు, బొబ్బిలి డివిజన్ అధ్యక్షులు రామునాయుడు, పార్వతీపురం జిల్లా సెక్రెటరీ రాయల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయ పునఃనిర్మాణం కోసం విరాళాలు సేకరించిన. ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే

జియ్యమ్మ వలస/గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలంలో చిన తిరుపతి గా పేరుగాంచిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునఃనిర్మాణం కోసం గురువారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించటం జరిగింది. కార్యక్రమంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు, పాల్గొన్నారు.

పేదల ప్లాట్లకు రక్షణ కల్పించాలి

బిల్డర్ వెంకటేష్ పై చర్యలు తీసుకోవాలి

కొర్రెముల బాధితులను పరామర్శించిన సిపిఎం నేతలు

తెలంగాణ బ్యూరో : పేదలను మోసం చేస్తున్న బిల్డర్ వెంకటేష్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు చింతల యాదయ్య, సబితా అన్నారు. ఘట్కేసర్ మండలంలో పోచారం మున్సిపాలిటీ పరిధిలో కొర్రెముల ప్రాంతంలో పేదల భూములను కబ్జా చేస్తూ మోసగిస్తున్న బిల్డర్ వెంకటేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అక్కడి పేదలకు రక్షణ కల్పించాలని సిపిఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య సిపిఎం మండల కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన భూ కుంభకోణం పై సిపిఎం నాయకుల బృందం పోచారం మున్సిపల్ కొర్రెమూల గ్రామ పరిధిలోని ఏకశీల నగర వెంచర్ ప్లాట్ల బాధితులను కలిసి అండగా ఉంటామని ప్రకటించారు గురువారం అక్కడ పేదల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు సిపిఎం పార్టీ నాయకులు సందర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత ప్లాట్ల బాధితులను సందర్శించి మాట్లాడుతూ 1985లో, 149 ఎకరాలలో 2187 ప్లాట్లు చేసి అమ్మినారు. ఈ యొక్క వెంచర్ చేసి సామాన్య ప్రజలకు అమ్మి అధికారులు, బిల్డర్ వెంకటేష్ ఏకమై దొంగ పాస్ బుక్కులు సృష్టించి బ్యాంకులో 40 కోట్ల అప్పు తీసుకున్న వెంకటేష్ ల్యాండ్ గ్రాఫింగ్ మరియు చీటింగ్ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. 2187 మంది కొనుగోలు చేసిన ప్లాట్లను ఈరోజు ఈ భూమి వ్యవసాయ భూమి మాది అని దొంగ పాస్ బుక్కులు సృష్టించి రౌడీలను గుండాలను పెట్టి ప్లాట్ల యజమానులను భయ భ్రాంతులకు గురి చేసి వారి యొక్క ప్లాట్లను కాజేయాలని చూస్తున్నారు మేము వెళ్ళిన తర్వాత వి శ్రీనివాస్ అనే ఒక బాధితుడు ప్లాట్ నెంబరు 809, 200 గజాల ప్లాటును 2008 లో తీసుకున్నాడు. ఇంటి నిర్మాణం కోసం గ్రామపంచాయతీ పర్మిషన్ మరియు ఎల్ ఆర్ ఎస్ బోర్ పర్మిషన్ కరెంటు పర్మిషన్ తీసుకున్నాడు. కరెంటు కొరకు 36వేల డిడి కట్టి పర్మిషన్ తీసుకున్న తర్వాత వేసిన స్తంభాలను ఉడదీశారు , బ్యాంకు లోను 30 లక్షలు శాంక్షన్ అయినాయి 12 లక్షలు బ్యాంకు నుండి రిలీజ్ చేశారు. ఇల్లు పూర్తి అయిన తర్వాత జెసిపి తో గ్రామపంచాయతీ వాళ్లు కూల్చినారు అధికారులను అడగగా మీకు పర్మిషన్ ఉన్నది తిరిగి నిర్మాణం చేసుకోమని చెప్పడంతో మళ్లీ నిర్మాణం చేసుకున్నాడు బిల్డర్ వెంకటేష్ గుండాలను రప్పించి అతని ఇల్లుని కూల్చివేశారు అని శ్రీనివాసు సిపిఎం పార్టీ నాయకులకు బోరున విలపిస్తూ విన్నవించుకున్నాడు పర్మిషన్ ఇచ్చినటువంటి అప్పటి కొర్రెముల గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత ని ఉద్యోగంలో నుండి తొలగించాలి గుడ్డిగా పాస్ బుక్కులను జారీచేసిన ఎమ్మార్వో ని సస్పెండ్ చేయాలి ప్లాట్ల యజమానులకు భరోసా కల్పించి వీధి రౌడీలు రాకుండ పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చల్లగుండ అరుణ కే అలివేల జి నాగమణి బి సునీత ప్లాట్ల బాధితులు పాల్గొన్నారు..

పీ.ఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని

సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర మంత్రి - కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం : సోలార్ విద్యుత్ వాడకంలో పురిటిపెంట గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎమ్.ఈ, సెర్ప్, ఏన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక శ్రీ కన్వెన్షన్ హాల్లో బొబ్బిలి డివిజన్ శాఖ పి.ఎం సూర్య ఘర్ యోజన అనే సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సబ్సిడీపై అందజేస్తున్న సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రజలు సద్వినిచేసుకోవాలన్నారు. ఈ పథకాన్ని జిల్లాలో తన నియోజకవర్గంలోని పురిటిపెంట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామన్నారు. ఈ గ్రామంలో గల ప్రజలందరూ సోలార్ విద్యుత్తు వాడకంలో ముందంజలో నిలిచి జిల్లాకే ఆదర్శంగా నిలవాలన్నారు. భవిష్యత్తులో ఏర్పడే విద్యుత్ కష్టాలను అధిగమించాలంటే సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ఎంతో అవసరం అన్నారు. తమ సొంత ఇండ్ల స్లాబ్ పైన సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని, విద్యుత్తు ఉత్పత్తి చేసుకునే మంచి అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. దీనిపై సబ్సిడీ సదుపాయం కూడా ఉందన్నారు. బ్యాంకులు ఎటువంటి గ్యారెంటీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తాయి అన్నారు. సోలార్ ప్యానల్స్ నిర్వహణపై డ్వాక్రా మహిళలకు శిక్షణ కల్పించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా తమ విద్యుత్తును తామే ఉత్పత్తి చేసుకునే అవకాశం వినియోగదారులకు కలుగుతుందన్నారు. ప్రజలకు కరెంటు కష్టాలు కూడా దీనివల్ల తీరుతాయి అన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పి వి వి గోపాలరాజు, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, జి గోవింద, వైకుంఠం ప్రదీప్ కుమార్ శీరంరెడ్డి రామ్ కుమార్, ట్రాన్స్కో ఏడిఈ శివకుమార్, డిఆర్డిఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, జడ్పీ సీఈఓ, ట్రాన్స్కో ఎస్సీ, ఎంపీడీవో బి. కళ్యాణి, తాసిల్దార్ బి. రత్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ జమానాలో భారీ కుంభకోణం

దాతలకు ఏటా కొన్ని రోజులు ఉచిత వసతి

20 ఏళ్లు దాటితే డోనర్ల లేఖలు చెల్లవు

అయినా... వారి పేరుతో నకిలీ లేఖల సృష్టి

దళారులతో కొందరు సిబ్బంది కుమ్మక్కు

ఆన్‌లైన్‌లో ఉచితంగా గదుల బుకింగ్

భక్తుల నుంచి సొమ్ములు వసూలు

టీటీడీకి రూ.కోట్లలో నష్టం



'దర్శనం బాగా జరిగిందా? ఎక్కడ బస చేశారు?'... తిరుమలకు వెళ్లి వచ్చిన వారిని సర్వసాధారణంగా అడిగే ప్రశ్నలివి! కొండ మీద 'అకామిడేషన్'కు అంత గిరాకీ! అందులోనూ... కాటేజీలు, స్పెషల్ గెస్ట్‌హౌసలకు మరింత డిమాండ్! వైసీపీ హయాంలో ఈ 'డిమాండ్'ను బాగా సొమ్ము చేసుకున్నారు. దాతల పేరుతో దండుకున్నారు! కొందరు దళారులు, సిబ్బంది కలిసి చేసిన ఈ దందా తాజాగా బయటికి వచ్చింది. గదుల విషయంలో గందరగోళం, ఉన్న వసతిని సమర్థంగా వినియోగించడంపై అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్య చౌదరి దృష్టి సారించినప్పుడు ఈ కుంభకోణం బయటపడింది. కాదేదీ అవినీతికి అనర్హం! దోచుకునేందుకు, దాచుకునేందుకు ఏ చిన్న చాన్స్ దొరికినా దోపిడీనే! కొండలనైనా... కొండమీది దేవుడినైనా వదిలేదే లేదు! ఇదీ.. ఐదేళ్లపాటు జగన్ జమానా సాగిన తీరు! తిరుమలలో వైసీపీ పెద్దలు అడ్డగోలుగా దర్శనాలకు గేట్లెత్తగా.. దళారులు, సిబ్బందిలో కొందరు గదుల స్కామ్‌కు తెరలేపారు. ఐదేళ్లు అప్రతిహతంగా ఈ కుంభకోణం కొనసాగింది. తిరుమలలో డోనర్ కాటేజీలు, గెస్ట్‌హౌస్‌లు నిత్యం బుక్ అవుతున్నా... వాటి నుంచి ఆదాయం మాత్రం తగినంత రావడంలేదు! డోనర్ (దాత) స్కీమ్ కింద రూమ్‌లు బుక్ అవుతున్నట్లుగా రిజిస్టర్‌లో రాసేస్తున్నారు. దీనిపై లెక్కాపత్రం లేకుండా పోయింది. అదనపు కార్యనిర్వహణాధికారి వెంకయ్య చౌదరి ఈ అంశంపై దృష్టి సారించి... ఆరా తీయడంతో అసలు విషయం బయటపడింది. దాదాపు 200లకుపైగా కాటేజీలు, గెస్ట్‌హౌస్‌లను 'దాతల' పేరుతో బుక్ చేసి, వాటిని ఇతర భక్తులకు అద్దెకు ఇచ్చుకున్నట్లు వెల్లడైంది. ఐదేళ్లపాటు సాగిన ఈ దందాతో టీటీడీకి కోట్లలోనే నష్టం వాటిల్లినట్లు అంచనా. తిరుమల కొండ మొత్తం ఆ దేవదేవుడికే సొంతం. అక్కడ ప్రైవేటు ఆస్తులు ఉండటానికి వీల్లేదు. అయితే... భక్తులకు అవసరమైన వసతి సదుపాయం మొత్తం టీటీడీ కల్పించలేదు కాబట్టి, దాతల నుంచి 'డోనర్ స్కీమ్' కింద విరాళాలు స్వీకరి స్తుంది. వీటి ద్వారా కాటేజీలు, గెస్ట్ హౌస్‌లను నిర్మిస్తారు. ఖర్చు దాతలదే అయినా... కాటేజీలు మాత్రం టీటీడీకే సొంతం. బుకింగ్, నిర్వహణ మొత్తం టీటీడీయే చూసుకు ంటుంది. కాటేజీలకు విరాళం ఇచ్చిన దాతలకు... మొదట్లో ఏడాదిలో 60 రోజులపాటు వారికి గానీ, వారు సూచించిన వారికి గానీ ఉచితంగా వసతి కల్పించేవారు. తర్వాత దీనిని 30 రోజులకు కుదించారు. ఇక... గెస్ట్‌హౌస్‌లు నిర్మించిన వారికి ఏటా 3 రోజులు మాత్రమే ఉచితంగా కేటాయిస్తారు. వారికి వీఐపీ బ్రేక్ దర్శనం కూడా కల్పిస్తారు. అయితే... ఇది శాశ్వతంగా ఉండే వెసులుబాటు కాదు. 20 ఏళ్లుమాత్రమే దాతలకు ఈ సౌకర్యం ఉంటుంది. అదే... సంస్థల పేరిట విరాళం ఇస్తే పాతికేళ్లు ఈ సౌలభ్యం కల్పిస్తారు. ఆ తర్వాత కాటేజీలు, గెస్ట్‌హౌసలు పూర్తిగా టీటీడీ పరమవుతాయి. ఒకవేళ దాత మరణిస్తే... అక్కడితోనే ఉచిత వసతి సదుపాయం కూడా ఆగిపోతుంది.

వాలంటీర్లు సేవా దృక్పథంతో పనిచేయాలి

డి.డి సోమేశ్వరరావు

గజపతినగరం: గ్రామాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని, ఇందుకోసం వాలంటీ టీచర్లు సేవా దృక్పథంతో పనిచేయాలని జిల్లా వయోజన విద్య డిడి అల్లు సోమేశ్వర రావు అన్నారు. వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వాలంటీ టీచర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాలంటీ టీచర్లకు ఎటువంటి గౌరవ వేతనం లేకపోయినా, సేవా దృక్పథంలో పనిచేసేందుకు ముందుకు రావడం అర్హనీయమన్నారు. ప్రతి ఒక్క నిరీక్షరాశులకు చదవడం, రాయడం ముఖ్యంగా నేర్పించాలన్నారు. ప్రతి ఒక వాలంటీ టీచర్లకు పదిమంది నిరక్ష రాశులను కేటాయించడం జరిగిందన్నారు. ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక మాట్లాడుతూ, సంపూర్ణ అక్షరాస్యతతో అభివృద్ధి సాధ్యం అన్నారు. జడ్పిటిసి గార తవుడు మాట్లాడుతూ, ఈ శిక్ష తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో బి. కళ్యాణి, ఎం.ఈ.ఓ ఎస్. విమలమ్మ, ఏ.పి.ఎం సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

ఘనంగావిద్యాశాఖ మంత్రినారాలోకేష్ జన్మదిన వేడుకలు

అరుకు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు దేవకోట వెంకట నాయుడు

జియ్యమ్మవలస./కొమరాడ/ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం టిడిపి కార్యకర్తలు నాయకులు తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కొమరాడ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ముందు లోకేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేకును కట్ చేసి పలువురు వృద్ధులకు మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక నాయకుడు బత్తిలి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అరుకు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు.దేవకోట వెంకట్ నాయుడు. మాట్లాడుతూయువగళం పేరుతో రాష్ట్రమంతా పర్యటించి రాష్ట్ర ప్రజల మనసులను దోచుకోవడమే కాకుండా తమ చక్కటి వాగ్ధాటితో తెలుగు యువతకు కూడా దగ్గరయ్యారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యువగళం కార్యక్రమమునకు ఊహించిన దాని కంటే విశేష స్పందన కలిగింది. పరిణితి చెందిన యువనాయకుడిగా. తండ్రికి తగ్గ తనయుడుగా పరిపూర్ణమైన సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు, ఈ యువ గళం ద్వారా తనకు ఉన్నాయని నిరూపిం చుకున్నారు. ఆద్యంతం ఈ యువగళం కార్యక్రమం రాష్ట్ర ప్రజలలో మరోవైపు యువతలో మంచి ప్రేరణ తీసుకొచ్చింది గులిపిలిసుదర్శన్. రావు .గొట్టాపుత్రినాథం. వప్పంగిరాఘవ. యువ నాయకుడు బొంగుభానుజీ. పాలక.నూకరాజు.గులిపిల్లి మురళి. జనసేన కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సారీ చెప్పిన అర్ష్‌దీప్..
మ్యాటర్ ఏంటో తెలిస్తే నవ్వాగదు

టీమిండియా యంగ్ సెన్సేషన్ అర్ష్‌దీప్ సింగ్ వీర ఫామ్‌లో ఉన్నాడు. మ్యాచ్ మ్యాచ్‌కు మరింత ఇంప్రూవ్ అవుతున్న ఈ స్పీడ్‌స్టర్.. సీనియర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి దారిలో నడుస్తున్నాడు. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తున్నాడీ సర్దార్జీ. వైట్‌బాల్ క్రికెట్‌లో భారత్ నిలకడగా విజయాలు సాధించడంలో అర్ష్‌దీప్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. లెఫ్టార్మ్ పేస్‌తో అపోజిషన్ టీమ్స్‌ను చావుదెబ్బ తీస్తూ టీమిండియాకు ప్రధాన అస్త్రంగా మారాడు. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20లోనూ ఓపెనర్లను ఔట్ చేసి.. భారత్‌కు అదిరిపోయే బ్రేక్ ఇచ్చాడు. కెరీర్‌లో రాకెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్న అర్ష్‌దీప్ ఒక విషయంలో క్షమాపణలు చెప్పాడు. ఎందుకో ఇప్పుడు చూద్దాం..

దాటేశాడు!

సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌కు క్షమాపణలు చెప్పాడు అర్ష్‌దీప్. అతడు సారీ చెప్పడం వెనుక ఓ కారణం ఉంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20లో అర్ష్‌దీప్ 2 వికెట్లు పడగొట్టాడు. దీంతో భారత్ తరఫున పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు (61 మ్యాచుల్లో 97 వికెట్లు) పడగొట్టిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. యుజ్వేంద్ర చాహల్ (96 వికెట్లు)ను అతడు అధిగమించి టాప్ ప్లేస్‌లో నిలిచాడు. చాహల్ రికార్డును బ్రేక్ చేసిన అర్ష్‌దీప్ మీద సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా దీనిపై స్పందించిన స్పీడ్‌స్టర్.. సీనియర్ స్పిన్నర్‌కు సారీ చెప్పాడు.

అంతా అద్భుతం!

నీ రికార్డును అధిగమించినందుకు నన్ను క్షమించు అంటూ చెవులు పట్టుకొని మరీ చాహల్‌కు క్షమాపణలు చెప్పాడు అర్ష్‌దీప్. అయితే సీరియస్‌గా కాకుండా కాస్త నవ్వుతూ, టీజ్ చేస్తూ సారీ చెప్పాడు. ఆ తర్వాత ఈ ఫీట్‌ను అందుకోవడంపై స్పందించాడు. 'అద్భుతంగా అనిపిస్తోంది. ఇన్నాళ్లు నేను పడిన కష్టానికి, శ్రమకు సరైన ఫలితం దక్కినందుకు ఎంతో సంతోషంగా ఉంది. దేశం తరఫున ఇలాగే ఆడేందుకు ప్రయత్నిస్తా. మరిన్ని వికెట్లు తీస్తూ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించేందుకు ట్రై చేస్తా' అని అర్ష్‌దీప్ చెప్పుకొచ్చాడు. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సూపర్బ్‌గా బౌలింగ్ చేశాడని మెచ్చుకున్నాడు. మిడిల్ ఓవర్లలో అతడు వికెట్లు తీయకపోతే ఇంగ్లండ్ భారీగా పరుగులు పిండుకునేదన్నాడు. వరుణ్ వల్ల వరుస క్రమంలో వికెట్లు పడటం, ఇతర బౌలర్లు అదరగొట్టడంతో తక్కువ స్కోరుకే కట్టడి చేయగలిగామన్నాడు అర్ష్‌దీప్. పేసర్ సారీ చెప్పడంపై భిన్నమైన కామెంట్స్ వస్తున్నాయి. రికార్డు బ్రేక్ చేసినందుకు క్షమాపణలు చెబుతూ చాహల్‌ను సున్నితంగా హర్ట్ చేశాడని.. అర్ష్‌దీప్ నిజంగా ఫన్నీ అంటున్నారు.

కోహ్లీపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు..
సచిన్‌తో పోలిస్తే అంటూ..

క్రికెట్‌లో ఎవరు గ్రేట్ బ్యాటర్? ఎవరు తోపు బౌలర్? లాంటి డిస్కషన్స్ ఎప్పుడూ నడుస్తూ ఉంటాయి. ఎవరైనా కొత్త ఆటగాడు వచ్చి సంచలన ప్రదర్శనలు ఇచ్చినప్పుడు, కొన్నాళ్ల పాటు నిలకడగా రాణించినప్పుడు ఇలాంటి చర్చలు మరింత ఊపందుకుంటాయి. ముఖ్యంగా ఎవరు గొప్ప బ్యాటర్? అనే డిస్కషన్ అయితే ఎప్పటికీ జరుగుతూనే ఉంటుంది. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్, కింగ్ విరాట్ కోహ్లీ మధ్య కంపారిజన్స్ కూడా చూస్తూనే ఉన్నాం. ఇద్దరిలో ఎవరు గ్రేట్? అంటూ సోషల్ మీడియాలోనూ అనేక చర్చలు జరుగుతుంటాయి. ఈ అంశంపై తాజాగా స్పందించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయన ఏమన్నారంటే..

ఇద్దరూ ఇద్దరే!

ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. అక్కడ మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా పలు అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక పురోగతితో పాటు ఇతర అంశాల మీదా స్పందించారు. మాటల్లో భాగంగా క్రికెట్ ప్రస్తావన రాగానే సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌తో పాటు విరాట్ కోహ్లీ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు రేవంత్. ఒకవైపు సచిన్, గవాస్కర్‌ను పొగుడుతూనే మరోవైపు ఇది అతడి జమానా అంటూ విరాట్‌ను పొగడ్తల్లో ముంచెత్తారు సీఎం.

ఇది అతడి జమానా!

'క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్ ఇద్దరూ దిగ్గజాలుగా చెప్పాలి. కానీ ఇది విరాట్ కోహ్లీ జమానా. ఈ ఆట ఎలా ఆడాలో అతడు నేర్పిస్తున్నాడు' అని రేవంత్ చెప్పుకొచ్చారు. ఒకవైపు సచిన్ గ్రేట్ అంటూనే మరోవైపు కోహ్లీ కూడా తోపు అంటూ ఇద్దర్నీ ప్రశంసల్లో ముంచెత్తారు ముఖ్యమంత్రి. ఈ తరం కోహ్లీదేనని మెచ్చుకున్నారు. కాగా, రేవంత్ దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణలో ఇన్వెస్ట్‌మెంట్‌కు గల అవకాశాలపై మీటింగ్‌లో వివరించారు.

తొలి టీ20లో ఇంగ్లండ్ చిత్తు

వరుణ్ మాయాజాలం

భారత్ అదిరే బోణీ

బట్లర్ అర్ధ శతకం వృథా

కోల్‌కతా: అభిషేక్ శర్మ (34 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 79) దుమ్మురేపే అర్ధ శతకంతోపాటు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వరుణ్ చక్రవర్తి (3/23) తిప్పేయడంతో.. ఇంగ్లండ్‌తో టీ20 సిరీసను టీమిండియా ఘనంగా ఆరంభించింది. బుధవారం జరిగిన తొలి టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. తొలుత ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 132 పరుగులకు కుప్పకూలింది. జోస్ బట్లర్ (44 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒంటరి పోరాటం చేశాడు. అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేదనలో భారత్ 12.5 ఓవర్లలో 133/3 స్కోరు చేసి గెలిచింది. సంజూ శాంసన్ (26), తిలక్ వర్మ (19 నాటౌట్) సత్తాచాటారు. రెండో టీ20 శనివారం చెన్నైలో జరగనుంది.

బాదుడే.. బాదుడు..

ఛేదనలో ఓపెనర్ అభిషేక్ వీరవిహారంతో.. భారత్ సులువుగా నెగ్గింది. ఎడాపెడా షాట్లతో శర్మ విరుచుకుపడడంతో ఇంగ్లండ్ బౌలర్లకు దిక్కుతోచలేదు. శాంసన్‌తో కలసి తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించిన అభిషేక్.. తిలక్ వర్మతో మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో టీమిండియా మరో 43 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకొంది. ఛేదనను భారత్ ధాటిగానే ఆరంభించింది. రెండో ఓవర్‌లో అట్కిన్సన్ బౌలింగ్‌లో శాంసన్ 4,4,6,4,4తో ఏకంగా 22 పరుగులు రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లో అభిషేక్ 4,6తో జోరు చూపాడు. అయితే, శాంసన్, కెప్టెన్ సూర్యకుమార్ (0)ను ఆర్చర్ అవుట్ చేసి ఝలక్ ఇచ్చాడు. కానీ, తిలక్ సహకారంతో అభిషేక్ చెలరేగి పోయాడు. ఆరో ఓవర్‌లో అభిషేక్ రెండు సిక్స్‌లు, బౌండ్రీ బాదడంతో.. భారత్ 63/2తో పవర్‌ప్లేను ముగించింది. రషీద్ బౌలింగ్‌లో బతికి పోయిన అభిషేక్ 4,6,6తో 16 పరుగులు పిండుకొన్నాడు. ఇదే జోరులో మరో సిక్స్‌తో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. దీంతో 10 ఓవర్లకు భారత్ 100/2తో పటిష్ట స్థితిలో నిలిచింది. ఇక, విజయానికి 8 పరుగుల దూరంలో ఉండగా.. అభిషేక్‌ను రషీద్ అవుట్ చేశాడు. కానీ, తిలక్ బౌండ్రీతో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు.

స్పిన్ ఉచ్చులో చిక్కి..

మిస్టరీ స్పిన్నర్ వరుణ్ మాయాజాలంతో.. ఇంగ్లండ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. కెప్టెన్ బట్లర్ మినహా మిగతా బ్యాటర్లు కనీస పోరాటాన్ని కనబర్చలేక పోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ ఆదిలోనే తడబడింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (0), బెన్ డకెట్ (4)ను అవుట్ చేసిన అర్ష్‌దీప్.. పవర్‌ప్లేలోనే ప్రత్యర్థికి షాకిచ్చాడు. కానీ, వన్‌డౌన్‌లో వచ్చిన బట్లర్.. స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. బ్రూక్ (17)తో కలసి మూడో వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యంతో జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. అయితే, మధ్య ఓవర్లలో భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ పరుగులను కట్టడి చేశారు. ఎనిమిదో ఓవర్‌లో బ్రూక్, లివింగ్‌స్టోన్ (0)ను అవుట్ చేసిన చక్రవర్తి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బకొట్టాడు. దీంతో 10 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్ 74/4తో ఒత్తిడిలో పడింది. ఓవైపు వికెట్లు పడుతున్నా ధాటిగా ఆడుతున్న బట్లర్ అర్ధ శతకం పూర్తి చేసుకోగా.. జాకబ్ బెథెల్ (7)ను పాండ్యా పెవిలియన్ చేర్చాడు. ఓవర్టన్ (2), అట్కిన్సన్ (2)ను అక్షర్ వరుస ఓవర్లలో వెనక్కిపంపాడు. అయితే, 17వ ఓవర్‌లో చక్రవర్తి బౌలింగ్‌లో సిక్స్ బాదిన బట్లర్.. ఆ తర్వాతి బంతికి క్యాచవుట్ కావడంతో డెత్ ఓవర్లలో ఇంగ్లండ్ మరింత డీలాపడింది. ఆర్చర్ (12), రషీద్ (8 నాటౌట్) తొమ్మిదో వికెట్‌కు

రంజీ మ్యాచ్‌లో విఫలమైన రోహిత్ శర్మ..
యువ ఆటగాడి ప్లేస్ ఆక్రమించడంటూ ఆగ్రహం..!

రంజీ ట్రోఫీలో భాగంగా ముంబయి-జమ్మూ కశ్మీర్ మధ్య గురువారం మ్యాచ్ మొదలైంది. దాదాపు పదేళ్ల తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ దేశవాళీ క్రికెట్ ఆడుతుండడంతో మ్యాచ్‌ను చూసేందుకు చాలామంది అభిమానులు స్టేడియానికి చేరుకున్నారు. క్రీజులో ఎక్కువగా సేపు చూడాలన్న అభిమానుల ఆశ తీరలేదు. రోహిత్ కేవలం మూడు పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. గత కొంతకాలంగా పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్న హిట్‌మ్యాన్ రంజీల్లోనూ విఫలం కావడంతో అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయ మ్యాచుల్లో, దేశవాళీ మ్యాచుల్లో ప్రదర్శన ఏమాత్రం బాగా లేదని మండిపడుతున్నారు. రోహిత్ ప్లేస్‌లో తుది జట్టుకు దూరమైన ఆయుష్ మాత్రేకు అభిమానులు మద్దతు ప్రకటించారు. యువ ఆటగాడి స్థానాన్ని రోహిత్ ఆక్రమించుకున్నాడని అభిమానులు విమర్శించారు. వాస్తవానికి జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో రోహిత్‌పై చాలా అంచనాలున్నాయి. దేశవాళీ టోర్నీలో భారీగా పరుగులు చేసి తిరిగి ఫామ్‌లోకి వస్తాడని అభిమానులు భావించారు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం రోహిత్ మూడు పరుగులకే అవుట్ అయ్యాడు. ఆయుష్ మాత్రే ప్లేస్‌లో రోహిత్ శర్మ తుదిజట్టులోకి వచ్చాడు. ముంబయి తరఫున ఆడిన చివరి రంజీ మ్యాచ్‌లో ఆయుష్ సెంచరీ సాధించాడు. సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను తొలి ఇన్నింగ్స్‌లో 116 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఆయుష్ ఈ సీజన్‌లో రంజీలో తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 45.33 సగటుతో 408 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నది. విజయ్ హజారే ట్రోఫీలో ముంబయి తరఫున తన చివరి మ్యాచ్‌లో 148 పరుగులు కూడా చేశాడు. రంజీ డిఫెండింగ్ చాంపియన్ ముంబయి ఫామ్‌లో లేని రోహిత్ కోసం ఆయుష్‌ను పక్కన పెట్టడం ఏమాత్రం అభిమానులకు రుచించలేదు. మ్యాచ్‌లో ఆయుష్‌ను తుదిజట్టు నుంచి తప్పించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి నుంచి దేశవాళీ క్రికెట్ వరకు రోహిత్ శర్మ ఓ యువ క్రికెటర్ స్థానాన్ని తినేశాడని ఓ యూజర్ ఆరోపించాడు. ఎలాంటి తప్పు చేయకుండానే ఆయుష్‌ను తప్పించారని విమర్శించాడు. గత రంజీ మ్యాచ్, విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లో సెంచరీ చేసిన యువ ఆటగాడు ఆయుష్ మాత్రే అని.. నిస్వార్థంగా రంజీలు ఆడాలనుకుంటున్న యువ ఆటగాడిని తొలగించారని.. రోహిత్‌ను అత్యంత స్వార్థపూరిత క్రికెటర్ అంటూ లీసా అనే యూజర్ ఆరోపించారు. మరో నెటిజన్ ఇంటర్నేషనల్ మ్యాచ్ అయినా.. డొమెస్టిక్ క్రికెట్ అయినా సేమ్ టూ సేమ్ అంటూ రోహిత్‌పై సెటైర్లు వేశారు.

అండర్-19 ప్రపంచకప్..
సూపర్ సిక్స్‌లోకి యువ భారత్..!

మలేషియా వేదికగా జరుగుతున్న అండర్-19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా సూపర్ సిక్స్‌లోకి ప్రవేశించింది. శ్రీలంకపై 60 పరుగులతో విజయం సాధించింది. మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ గొంగాడి త్రిష బ్యాటింగ్‌తో పాటు బౌలర్లు సైతం రాణించడంతో బౌలర్లు రాణించడంతో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. క్లిష్ట పరిస్థితుల్లో త్రిష 44 బంతుల్లో ఐదు ఫోర్లు, ఇక సిక్సర్ సహాయంతో 49 పరుగులు చేసింది. మొదట టాస్ గెలిచిన శ్రీలంక జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియాకు మొదట్లోనే షాక్ తగిలింది. ఓపెనర్ జీ కమలిని 5 పరుగులకే అవుట్ అయ్యింది. ఆ తర్వాత సానికా చల్కే డకౌట్‌గా వెనుదిరిగింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. మరో వైపు మరో ఓపెనర్ త్రిష లంక బౌలర్లను ఎదుర్కొంటూ బ్యాటింగ్ చేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో మిథిలా వినోద్ (10 బంతుల్లో 16), వీజే జోషిత (తొమ్మిది బంతుల్లో 14) చివరి ఓవర్లలో వేగంగా పరుగులు చేశారు. దాంతో నిర్ణీత 20 ఓవర్లలో యువ భారత్ తొమ్మిది వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. లంక బౌలర్లలో ప్రముది మేథ్సార, లిమాన్స తిలకరత్న, అసేని తలగుణేకు తలో రెండు వికెట్లు తీయగా.. చమోది ప్రబోధ, నాయక్కర, రష్మికకు తలో వికెట్ దక్కింది. ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన లంక జట్టు పెవిలియన్‌కు క్యూ కట్టింది. టీమిండియా బౌలింగ్ ధాటికి శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 58 పరుగులు మాత్రమే చేసింది. శ్రీలంక బ్యాట్‌వుమెన్స్‌కు బౌలర్లు ఏ దశలోనూ పరుగులు చేసేందుకు అవకాశం ఇవ్వలేదు. వీజే జోషిత, షబ్నమ్, పారుణిక సిసోడియాకు తలో రెండు వికెట్లు దక్కగా.. ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మకు తలో వికెట్ పడగొట్టారు. శ్రీలంక బ్యాటర్స్‌లో రష్మిక 15 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. టీమిండియా ఈ నెల 26న సూపర్ సిక్స్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడనున్నది. రెండో మ్యాచ్‌ను 28న నెదర్లాండ్‌తో ఆడనున్నది.

ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు.. రంజీ ట్రోఫీలో సంచలనం

టెస్టులు, ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో వికెట్లు తీయడం అంత ఈజీ కాదు. లాంగ్ ఫార్మాట్‌లో సుదీర్ఘ స్పెల్స్ వేసినా ఒక్కోసారి వికెట్లు రావు. కొందరు జిడ్డు బ్యాటర్లు బౌలర్లకు వికెట్లు ఇవ్వకుండా హింసిస్తారు. సాలిడ్ డిఫెన్స్‌తో అడ్డుపడతారు. సేమ్ టైమ్ పిచ్ నుంచి కూడా సపోర్ట్ దొరకదు. అయితే కొందరు బౌలర్లు మాత్రం బ్యాటర్, వికెట్, కండీషన్స్ లాంటివి పట్టించుకోకుండా తమదైన శైలిలో దూకుడుగా బౌలింగ్ చేస్తూ వికెట్ల పండుగ చేసుకుంటారు. నీళ్లు తాగినంత ఈజీగా 5 వికెట్ హాల్స్ తీస్తుంటారు. ఇంకొందరు ఆరేడు మందిని కూడా ఔట్ చేస్తారు. అయితే ఓ బౌలర్ మాత్రం సింగిల్ ఇన్నింగ్స్‌లో ఏకంగా 9 మంది బ్యాటర్లను పెవిలియన్‌కు పంపి సంచలనం సృష్టించాడు. అతడు ఎవరో ఇప్పుడు చూద్దాం..

క్రేజీ రికార్డు!

రంజీ ట్రోఫీలో సంచలనం నమోదైంది. గుజరాత్ స్పిన్నర్ సిద్ధార్థ్ దేశాయ్ స్టన్నింగ్ బౌలింగ్‌తో మైండ్ బ్లాంక్ చేశాడు. ఏకంగా 9 వికెట్లు తీసి వారెవ్వా అనిపించాడు. ఉత్తరాఖండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 15 ఓవర్లు వేసిన దేశాయ్.. 36 పరుగులు ఇచ్చి 9 మంది ప్రత్యర్థి బ్యాటర్లను పెవిలియన్‌కు దారి చూపించాడు. అతడి దెబ్బకు అపోజిషన్ టీమ్ 30 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. క్లాసికల్ ఆఫ్ స్పిన్ డెలివరీస్‌తో బ్యాటర్లకు పోయించాడు దేశాయ్. క్లీన్‌బౌల్డ్‌లు, ఎల్డీడబ్ల్యూలు చేస్తూ వచ్చిన బ్యాటర్‌ను వచ్చినట్లు డ్రెస్సింగ్ రూమ్‌కు పంపించాడు. ఈ క్రమంలో గుజరాత్ తరఫున బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్ నమోదు చేసిన వినూభాయ్ ధృవ్ (8/31)ను అధిగమించి టాప్‌లో నిలిచాడు. అతడి బౌలింగ్ చూసిన అభిమానులు ఇలాంటోడు నేషనల్ టీమ్‌కు ఎంపికైతే బాగుంటుందని కామెంట్స్ చేస్తున్నారు.

కోహ్లీని భయపెడుతున్న సూర్య.. అనుకున్నదే అవుతోంది

టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఖాతాలో లెక్కలేనన్ని రికార్డులు ఉన్నాయి. దశాబ్దంన్నరకు పైగా కెరీర్‌లో ఎన్నో పాత రికార్డులకు పాతర వేశాడు కింగ్. కొన్ని ఆల్‌టైమ్ రికార్డులు బ్రేక్ చేసి ఎవరికీ అందని స్థాయికి చేరుకున్నాడు. బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తూ మోడర్న్ గ్రేట్‌గా అందరి మెప్పు పొందుతున్నాడు. బ్యాటర్‌గానే కాదు.. కెప్టెన్‌గానూ టీమిండియాకు ఎన్నో అద్భుత విజయాలు కట్టబెట్టాడు కోహ్లీ. మూడు ఫార్మాట్లలోనూ దూకుడైన సారథ్యంతో జట్టును గెలుపుబాటలో నడిపిస్తూ పలు రికార్డులు క్రియేట్ చేశాడు. అయితే ఇప్పుడో విరాట్ రికార్డు ప్రమాదంలో పడింది. అదేంటో ఇప్పుడు చూద్దాం.. టీ20 క్రికెట్‌లో టీమిండియాకు అత్యుత్తమ సారథిగా ఉన్నాడు రోహిత్ శర్మ. అతడి నాయకత్వంలో ఆడిన 62 మ్యాచుల్లో 50 విజయాలు నమోదు చేసింది భారత్. పొట్టి ఫార్మాట్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఇండియా కెప్టెన్స్‌లో హిట్‌మ్యాన్ తర్వాత స్థానంలో లెజెండ్ మహేంద్ర సింగ్ ధోని ఉన్నాడు. అతడి హయాంలో ఆడిన 72 మ్యాచుల్లో 42 గెలుపులు నమోదు చేసింది మెన్ ఇన్ బ్లూ. ఈ లిస్ట్‌లో థర్డ్ ప్లేస్‌లో ఉన్నాడు కింగ్ కోహ్లీ. అతడి నేతృత్వంలో 50 మ్యాచుల్లో 32 విజయాలు సాధించింది భారత్. ఈ జాబితాలో నాలుగో స్థానంలో కొనసాగుతున్న సూర్యకుమార్ యాదవ్ అతడ్ని భయపెడుతున్నాడు.

రోహిత్‌నూ దాటేస్తాడా?

టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత భారత టీ20 జట్టు సారథ్య పగ్గాలు చేపట్టాడు సూర్య. అంతకుముందు కూడా పలు మ్యాచుల్లో టీమ్‌ను ముందుండి నడిపించాడు. అయితే పొట్టి ప్రపంచ కప్ ముగిసినప్పటి నుంచి మిస్టర్ 360 పూర్తిస్థాయి సారథిగా మారాడు. అతడి సారథ్యంలో ఇప్పటివరకు ఆడిన 18 మ్యాచుల్లో ఏకంగా 15 మ్యాచుల్లో విజయధంకా మోగించింది టీమిండియా. యువ ఆటగాళ్లను దూకుడైన సారథ్యంతో నడిపిస్తున్నాడు సూర్య. అతడు ఇలాగే టీమ్‌ను నడిపిస్తూ పోతే మరో ఏడాదిలో కోహ్లీ (32 గెలుపులు) రికార్డు తుడిచిపెట్టుకుపోవడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకో రెండేళ్ల పాటు నిలకడగా విజయాలు సాధిస్తే రోహిత్‌ను కూడా సూర్య భాయ్ అధిగమించడం పక్కా అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com